RNI No : APTEL 2020/80757

www.sreeprasthanam.in

శ్రీ ప్రస్థానం

మన దేశం..మన హక్కు

తెలుగు దినపత్రిక

కర్నూలు సంపుటి : 04 సంచిక : 89

శనివారం 03-08-2024

పేజీలు :04 వెల:రూ.2.00

## ఏలూరు కాలవ నీటిమట్టం తగ్గించండి

**-ఇరిగేషన్ ఎస్సీ ని కోరిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్**

తాడేపల్లిగూడెం, తాడేపల్లిగూడెం మండలం నవాబుపాలెం కొత్తూరు ఆరుగొలను గ్రామాల ఆయకట్టు వర్షపు నీటితో నేటికీ ముంపులో ఉందని ఏలూరు కాలువ నీటిమట్టం తగ్గించాలని ఇరిగేషన్ ఎస్సీ ని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కోరారు. తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద గురువారం నవాబుపాలెం సర్పంచ్ మద్దుకూరి ధనరాజు, కృష్ణయ్యపాలెం సర్పంచ్ బేతపూడి వెంకటేశ్వరరావు, జనసేన మండల అధ్యక్షుడు అడపా ప్రసాదులతో కలిసి రైతులు వారి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల అవతల గట్టున రైల్వే ట్రాక్, ఇవతల ఏలూరు కెనాల్ నీటిమట్టం ఎక్కువగా ఉండటం వల్ల వర్షపు నీరు చేలలోంచి బయటకు వెళ్లడం లేదని దీనివల్ల 20 రోజులుగా పంట నీటిమనక లోనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ వెంటనే ఏలూరు కాలువ నీటిమట్టం తగ్గించాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. ఎప్పుడు వర్షాలు కురిసిన ఇదే పరిస్థితి పునరావృతం అవుతుందని దీనిపై శాశ్వత చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలు వేయాలని అధికారుల ను ఆయన ఆదేశించారు.

## విలేఖరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా " శ్రీ ప్రస్థానం దినపత్రికలో " పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, సిసి ఇంచార్జులు, మండల స్థాయి పాత్రికేయులు కావలెను. సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజల ముంగిటకు తీసుకెళ్లాలనే ఆసక్తి, అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది.


**పెరుమాళ్ళ వర ప్రసాద్**

సంప్రదించవలసిన నంబర్లు

94916 28386 85220 22029

Land Line No : 08517 224194

# మహిళా-శిశు సంక్షేమ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష



## ఏడాదిలో ఫలితాలు సాధించే లక్ష్యంతో ప్రణాళికా బద్ధంగా పనిచేయాలని అధికారులకు సూచన

అమరావతి,పథకాలు అందించడమే కాదు.. వాటి ద్వారా అత్యుత్తమ ఫలితాలు సాధించే విధంగా ప్రణాళికతో పనిచేయాలని మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. సచివాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖపై సచివాలయంలో శుక్రవారం సీఎం సమీక్ష చేశారు. మహిళలు, అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల కోసం అమలవుతున్న కార్యక్రమాలపై సమీక్షించారు. అంగన్వాడీ కేంద్రాలు, మహిళా సాధికారత, మాతా శిశుమరణాలు, మిషన్ వాత్సల్య కింద చేపట్టే చైల్డ్ ప్రొటెక్షన్ కార్యక్రమాలపై అధికారులతో సీఎం సమీక్షించారు. గర్భిణులు, బాలింతలకు అమలవుతున్న పథకాలు, పిల్లలకు అందించే పౌష్టికాహార పథకాలపై సమీక్ష చేశారు. 2014లో ప్రవేశపెట్టిన బాలామృతం, అమృత హస్తం, గోరుముద్ద, గిరి గోరుముద్ద, బాల సంజీవని వంటి పథకాల స్థితిగతులను తెలుసుకున్నారు. రాష్ట్రంలో మొత్తం 55,607 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని...అందులో ప్రధాన అంగన్వాడీ కేంద్రాలు 48770 ఉండగా, మినీ అంగన్వాడీలు 6,837 ఉన్నాయని అధికారులు తెలిపారు. ఇందులో గిరిజన ప్రాంతాల్లో 8,311 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. 2014 నుంచి 2019 తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 12,496 కేంద్రాలను నిర్మించాలనే లక్ష్యంతో పనులు మొదలుపెట్టగా 2019 నాటికి అందులో 6,119 నిర్మాణాలు పూర్తి అయ్యాయిని, మరో 2800 నిర్మాణ దశలో ఉన్నాయని అధికారులు వివరించారు. అయితే గత ఐదు ఏళ్లలో అంగన్వాడీ కేంద్రాల నిర్మాణంపై దృష్టి పెట్టలేదని అధికారులు తెలిపారు. గత ప్రభుత్వం కొత్తగా 2,048 అంగన్వాడీ కేంద్రాలను మంజూరు చేసి కేవలం 18 కేంద్రాలను మాత్రమే పూర్తి చేసిందని అధికారులు వివరించారు. అంగన్వాడీల అప్ గ్రెడేషన్లో కూడా పురోగతి లేదని వివరించారు. రాష్ట్రంలో ఇప్పటికీ 14,597 అంగన్వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు లేవు అని, 8,455 సెంటర్లలో విద్యుత్తు సదుపాయం లేదని సీఎంకు అధికారులు సమీక్షలో వివరించారు. కేంద్ర నిధులు, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టాలని సీఎం అధికారులకు సూచించారు. రాష్ట్రంలో వీలైనన్ని ఉమెన్ హాస్టళ్లు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. మహిళా శిశు సంక్షేమ శాఖలో మంచి ఫలితాలు సాధించేలా సరికొత్త ఆలోచనలతో కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఏడాదిలోనే ఫలితాలు సాధించే లక్ష్యంతో ప్రణాళిక ప్రకారం పనిచేయాలని సూచించారు. పథకాలు అందించడమే కాదని...వాటి ఫలితాలు స్పష్టంగా కనిపించేలా శాఖ పనితీరు ఉండాలన్నారు. ఈ మేరకు మహిళా శిశు సంక్షేమ శాఖలో సమగ్ర ప్రణాళిక, సమూల మార్పులు తీసుకురావాలని ముఖ్యమంత్రి అన్నారు. కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి, అధికారులు పాల్గొన్నారు.

# ఏపీలో నూతన ఎక్సైజ్ పాలసీ అమలు కోసం నాలుగు బృందాల ఏర్పాటు



అమరావతి : ఏపీలో అమలులో ఉన్న మద్యం విధానం మారనుంది. కొత్త పాలసీని తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నహాలు చేస్తుంది. ఇందుకోసం ఆరు రాష్ట్రాల్లో అధ్యయనం కోసం నాలుగు బృందాలను ఏర్పాటు చేసింది. నాటి వైసీపీ ప్రభుత్వంమద్యం కొనుగోలు, విక్రయాల్లో అనేక అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని, జే బ్రాండ్ తో నాణ్యత లేని మద్యాన్ని సరఫరా చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుకున్నారని కూటమి నేతలు ఆరోపించారు.మద్యం, ఇసుక, నేరాలపై తీవ్రస్థాయిలో ప్రచారం చేసి అధికారంలోకి వచ్చిన కూటమి రాష్ట్రంలో నూతన ఎక్సైజ్ పాలసీని తీసుకురానున్నది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన నాలుగు బృందాలు తెలంగాణ, కర్ణాటక, ఉత్తర ప్రదేశ్రాజస్థాన్, కేరళ , తమిళనాడులో ఉన్న మద్యం పాలసీని స్టడీ చేసి నివేదికను ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది.ఒక్కో బృందంలో ముగ్గురేసి సభ్యులు ఆయా రాష్ట్రాలకు వెళ్లి అధికారులను సంప్రదించి వివరాలు తెలుసుకుని ఈ నెల 12 వ తేదీలోగా నివేదికలు ఇవ్వనున్నారు. మద్యం షాపులు, మద్యం కొనుగోళ్లు, ధరలు, నాణ్యత, డిజిటల్ పేమెంట్లపై సమగ్రంగా వివరాలు తెలుసుకోనున్నారు. నివేదికలు అందిన తరువాత సెప్టెంబర్ చివరి వారం నాటికి గాని, అక్టోబర్ మొదటి వారం నుంచి గాని నూతన ఎక్సైజ్ పాలసీని అమలులోకి తీసుకురానున్నారు.

# వైఎస్ జగన్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో బిందు సేద్యం నిర్వీర్యం : ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు



అమరావతి : ఏపీలో ఐదేండ్ల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన వైఎస్ జగన్ రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేసిందని ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు ఆరోపించారు. కేంద్రం నుంచే వచ్చే నిధులను మళ్లించి బిందు సేద్యాన్ని నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. శుక్రవారం వ్యవసాయశాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు.రైతుల పట్ల తీవ్ర కక్ష పూరితంగా వ్యవహరించారని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని వెల్లడించారు. బిందు సేద్యానికి కావల్సిన పనిముట్లకు తక్షణమే రిజిస్ట్రేషన్ను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. వైసీపీ (జఅఖ) పాలనలో రూ. 1167 కోట్ల బకాయిలు పెట్టిందని విమర్శించారు. దేశంలోనే అన్నపూర్ణ రాష్ట్రంగా వెలుగొందిన ఆంధ్రప్రదేశ్ను చివరిస్థానంలోకి తీసుకెళ్లారని ఆరోపించారు.

# రాష్ట్రపతి అధ్యక్షతన గవర్నర్ల సదస్సు ప్రారంభం



న్యూఢిల్లీ: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అధ్యక్షతన గవర్నర్ల సదస్సు ప్రారంభ మైంది. రెండు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సును రాష్ట్రపతి భవన్లో ముర్ము శుక్రవారం ప్రారంభించారు. ఈ గవర్నర్ల సదస్సుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా (ంఎతిబి వాష్ట్రజీష్ట్ర) హాజరయ్యారు. పలువురు కేంద్ర మంత్రులు, అన్ని రాష్ట్రాల గవర్నర్లు ఈ సదస్సుకు హాజరయ్యారు. ఈ సదస్సులో కీలక నిర్ణయాలపై చర్చ ఉంటుంది. దేశంలోని పలు కీలక అంశాలపై రెండు రోజులపాటు చర్చలు జరగనున్నాయి. నూత న నేర, న్యాయ చట్టాలు, ఉన్నత విద్యలో సంస్కరణలు, గిరిజన ప్రాంతాల అభివద్ధి , వెనుకబడిన జిల్లాలు- సరిహద్దు ప్రాంతాల అభివృద్ధిలో గవర్నర్ల పాత్రపై వంటి ప్రధాన అంశాలపై చర్చ ఉంటుందని తెలిసింది. ఇక రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టాక ముర్ము పాల్గొంటున్న మొదటి గవర్నర్ల సదస్సు ఇదేకావడం విశేషం.

## ఏపీలో లక్ష్మీపార్వతికి ఆ పోస్టు కూడా ఊస్టింగ్

అమరావతి : దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ సతీమణి లక్ష్మీ పార్వతి కి గత ప్రభుత్వం కేటాయించిన హోదాను ఉపసంహరిస్తూ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు శుక్రవారం ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. కిషోర్బాబు ఒక ప్రకటనను విడుదల చేశారు.వైఎస్ జగన్ ఏపీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత లక్ష్మీపార్వతికి తెలుగు అకాడమీ చైర్పర్సన్గా



బాధ్యతలను అప్పగించారు. ఆమె బాధ్యతలు చేపట్టిన సమయంలో గౌరవ ఆచార్యురాలు హోదాను కట్టబెట్టారు. వర్సిటీలో పరిశోధకులకు మార్గదర్శకం అందించే బాధ్యతను సైతం అప్పగించారు. ప్రస్తుత గౌరవ ఆచార్యురాలు హోదాను ఉపసంహరించుకుంటున్నట్లు రిజిస్ట్రార్ తెలిపారు. ఆమె వద్ద మార్గదర్శకం కోసం చేరిన పరిశోధకులను తెలుగు విభాగంలో మరొక ఆచార్యునికి మార్పు చేయాలని ఆదేశించామని వెల్లడించారు.ఏపీ ఎన్నికల్లో అధికార వైసీపీ ప్రభుత్వం ఓటమి తరువాత వైసీపీకి చెందిన నాయకులు తమ నామినేటెడ్ పోస్టులకు రాజీనామా చేశారు.

# విశాఖ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బెదిరింపులను ధీటుగా ఎదుర్కోవాలి : వైఎస్ జగన్


అమరావతి : ఉమ్మడి విశాఖపట్నం స్థానికసంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార పార్టీ బెదిరింపులకు పాల్పడే అవకాశముందని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ అన్నారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి విశాఖ నాయకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఈ ఎన్నికల్లోనూ మెజారిటీ లేకపోయినా ప్రలోభాలు, బెదిరింపులు, కుట్రలతో గెలిచేందుకు చేసే ప్రయత్నాలను ధీటుగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.విశాఖ జిల్లాలో వైసీపీకి భారీ మెజార్టీ ఉందని పేర్కొన్నారు. గెలువలేమని తెలిసినా కూడా చంద్రబాబుఅభ్యర్థిని నిలబెడుతారని అన్నారు. పార్టీ నాయకుల అభిప్రాయాల మేరకు వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బొత్స సత్యనారాయణ పేరును ఖరారు చేస్తున్నట్లు ప్రకటించారు. అభ్యర్థి గెలుపు కోసం పార్టీ నాయకులంతా ఐక్యంగా పనిచేయాలని సూచించారు.వైసీపీకి చెందిన విశాఖ ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ సార్వత్రిక ఎన్నికలకు



ముందు వైసీపీకి రాజీనామా చేసి జనసేనలో చేరారు. పార్టీ ఫిరాయింపునకు పాల్పడ్డ ఆయనపై వైసీపీ అధిష్టానం ఫిర్యాదుతో మండలి చైర్మన్ ఆయనపై అనర్హత వేటు వేశారు. దీంతో ఇక్కడ ఎమ్మెల్సీ స్థానానికి ఉప ఎన్నిక జరుగుతుంది.ఆగస్టు 6న ఉపఎన్నికకు నోటిఫికేషన్ విడుదల, అదేరోజు నుంచి నామినేషన్లు స్వీకరణ, ఆగస్టు 13 వరకు నామినేషన్లకు ఆఖరు గడువు , 14న పరిశీలన, 16న ఉపసంహరణ ప్రక్రియ ఉంటుందని ఎన్నికల అధికారులు వివరించారు. ఆగస్టు 30న ఉదయం 8 నుంచి సాయంత్రం 4గంటల వరకు ఉపఎన్నిక, సెప్టెంబరు 3వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగుతుందని వివరించారు.ఉమ్మడి విశాఖపట్నం ఉమ్మడి జిల్లా పరిధిలోని విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల పరిధిలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, జిల్లా ప్రజాపరిషత్, మండల ప్రజాపరిషత్ సభ్యులు కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోనున్నారు

# తిరుమల యాత్ర భక్తులకు దివ్యానుభూతిని కల్పించేలా చర్యలు : టీటీడీ ఈవో

తిరుమల : తిరుమలకు వచ్చే భక్తులందరికీ మెరుగైన సేవలు అందించి దివ్యానుభూతిని కల్పించేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని టీటీడీ ఈవో శ్యామలరావు వెల్లడించారు. తిరుమల అన్నమయ్య భవనంలో శుక్రవారం నిర్వహించిన డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. భక్తులకు శ్రీవారి దర్శనం, వసతి, ఇతర సౌకర్యాలు మరింత మెరుగ్గా కల్పించేందుకు, అందరి సమన్వయంతో ముందుకు వెళుతున్నామని పేర్కొన్నారు.టీటీడీ ఈవోగా బాధ్యతలు స్వీకరించడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు చెప్పారు. తిరుమలలోని హోటళ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, పరిశుభ్రమైన, నాణ్యమైన, రుచికరమైన ఆహార పదార్థాలను అందివ్వాలని ఆదేశాలు జారీ చేశామని భక్తులు అడిగిన ప్రశ్నలకు సమాదానం ఇచ్చారు. ఇప్పటికే ఆహార పదార్థాల తయారీదారులు , హోటల్ సిబ్బందికి ఫుడ్ సేఫ్టీ విభాగం అధికారులతో శిక్షణ నిర్వహించినట్లు వివరించారు.ఈ ఏడాది అక్టోబరు 4 నుంచి 12వ తేదీ వరకు జరగనున్న శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు చురుగ్గా ఏర్పాట్లు జరుగుతున్నాయని ఈవో ప్రకటించారు. బ్రహ్మోత్సవాల పనులను సెప్టెంబరు చివరినాటికి పూర్తి చేస్తామని వివరించారు. ఆగస్టు 15 నుంచి 17వ తేదీ వరకు శ్రీవారి ఆలయంలో పవిత్రోత్సవాలు జరగనున్నాయని, ఆగస్టు 14న అంకురార్పణంతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని ఆయన తెలిపారు.శ్రీవారి ఆలయం వద్ద గల పుష్కరిణిలో నీటిని పూర్తిగా తొలగించి పైపులైన్ల మరమ్మతులు, సివిల్ పనులు చేపట్టేందుకు ఆగస్టు 1 నుంచి పుష్కరిణిని మూసివేశామని ఈయన వెల్లడించారు. శ్రీవారి భక్తులు పుణ్యస్నానాలు చేసేందుకు వీలుగా పుష్కరిణి పైభాగంలో షవర్లు ఏర్పాటుచేశామన్నారు.సామాన్య భక్తులకు దర్శన సమయాన్ని పెంచేందుకుగాను జూలై 22వ తేదీ నుండి ఆఫ్ లైన్లో రోజుకు 1000 శ్రీవాణి దర్శనం (టికెట్లను మాత్రమే జారీ చేయాలని నిర్ణయించామని శ్యామలారావు తెలిపారు. శ్రీవాణి దాతలకు తిరుమల గోకులం విశ్రాంతి భవనంలో 900, మిగిలిన 100 టికెట్లను విమానాశ్రయంలో కరెంట్ బుకింగ్ కౌంటర్లో జారీ చేస్తున్నామని వివరించారు.శ్రీవారి భక్తులకు అవసరమైన వసతి, దర్శనం, ఆర్జితసేవ టికెట్లకు సంబంధించి మోసగిస్తున్న అనేక మంది దళారులను ఎప్పటికప్పుడు కనిపెట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని ఈవో తెలిపారు. టీటీడీ ఐటి వ్యవస్థను



మరింత బలోపేతం చేసి ఆర్జిత సేవలు, దర్శనం, వసతి తదితర సేవల బుకింగ్లో ఉన్న లోపాలను సరిదిద్దేందుకు చర్యలు చేపట్టామని అనన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేవోలు గౌతమి, వీరబ్రహ్మం, సీఈవో, అధికారులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

శనివారం 03-08-2024

## విపత్తు నిర్వహణకు పటిష్ఠ వ్యవస్థ అవసరం !

వయనాడ్‌లో సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇప్పటికే 300మందికపైగగా మృత్యువాత పడ్డట్లు, మరో 300కు పైగా గల్లంతు అయినట్లు వార్తలు వస్తున్నాయి. నిజంగా ఇదో జాతీయ విపత్తు. దేశం యావత్తూ మృతుల కుటుబాలకు అండగా ఉండాల్సిన అవసరం ఉంది. జాతీయ విపత్తులు సంభవించి నప్పుడు తోణ సాయంతో పాటు పునరావాసం కూడా ముఖ్యం. సర్వస్వం కోల్పోయిన వారికి అండగా ఉండి వారు తిరిగి జీవనం సాగించేలా చూడాలి. ఇది జాతి బాధ్యతగా గుర్తించాలి. విపత్తుల సమయంలో సకాలంలో స్పందించేలా వ్యవస్థను పటిష్టం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఏటా దేశవ్యాప్తంగా భారీ వర్షాల కారణంగా వరదలు ముంచెత్తుతున్నాయి. భారీ వర్షాల మూలంగా పెద్దయెత్తున నీరు వచ్చి చేరుతుండడంతో ప్రధానమైన డ్యాముల గేట్లను తెరవాల్సి రావడంతో దిగువన ఉన్న లోతట్టు ప్రాంతాలు జలదిగ్బంధనంలో చిక్కుకుని విలవిల్లా డుతున్నాయి. విపత్తుల సమయంలో స్వతంత్ర వ్యవస్థ రంగంలోకి దిగి ప్రజలను కాపాడడంతో పాటు, సహయాక చర్యల్లో నిమగ్నమయ్యేలా ఉంటే విమర్శలకు ఆస్కారం ఉండదు. హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక, కేరళ తమిళనాడు, తెలంగాణ, ఎపిల్లో ఏటా కుండపోతగా కురుస్తున్న వర్షాలతో ప్రజాజీవనం అతలాకుతలం అవుతున్నాయి. పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు, విరిగిపడుతున్న కొండ చరియలు, తెగిపోయిన రోడ్లు సాధారణ పౌర జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. లోతట్టు ప్రాంత ప్రజలను సకాలంలో సహాయక శిబిరాలకు తరలించడం, ప్రాణనష్టాన్ని తగ్గించగలగడం అన్నది ఇలాంటి సమయాల్లో ముఖ్యం. పునరావాస శిబిరాల్లో బాధితులకు మంచినీరు, ఆహారం, మందులు వంటి కనీస సదుపాయాలు కల్పించడం, అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం కూడా ముఖ్యమే. ప్రత్యేక యంత్రాంగం ఉండివుంటే వెంటనే రంగంలోకి దిగి యుద్ధ ప్రాతిపదికపై సహాయక చర్యలు చేపట్టే వీలుంటుంది. ఎన్డీఆర్‌ఎఫ్ దళాలు ఉన్నా దానిని మరితంగా పటిష్టం చేయాలి. దీనికి ఆర్మీ తరహా వ్యవస్థ అవసరం ఉంది. దేశంలో ఏ మూల ఎలాంటి ఉపద్రవం ముంచుకుని వచ్చినా సకాలంలో చేరుకుని సేవలు అందించే విధంగా తయారు కావాల్సి ఉంది. రైలు ప్రమాదాలు కావచ్చు.. వరదలు, భూకంపాలు, అగ్నిప్రమాదాలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో సకాలంలో సత్వరమే సేవలు అందించే వీలు కలుగుతుంది. ఇటీవలి వరదలు, రైలు ప్రమాదాలు చూశాక సుశిక్షిత సిబ్బంది అవసరముందని తెలుస్తోంది. దానికి సాంకేతికంగా సహాయ సహకారం అందించాలి. ప్రస్తుతానికి విపత్తులను ఎదుర్కోవడంలో ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు అనుసరించిన మార్గాలే ఇప్పుడు శరణ్యంగా మారాయి. ఈ దుస్తితి పోవాలంటే ఓ అత్యున్నత వ్యవస్థ అవసరం అన్నది గుర్తించాలి. కేంద్రరాష్ట్రాలు ఇందుకు ముందుకు రావాలి. ఉమ్మడిగా వ్యవస్థను తయారు చేసుకోవాలి. దీనిని ఆర్మీలో భాగంగా చేస్తే మరీ మంచిది. అలాగే దీనికి ప్రత్యేకంగా నిధుల కేటాయింపులు కూడా జరగాలి. సాధారణ ఆర్మీ ఇలాంటి సమయాల్లో అంతగా పనిచేయకపోవచ్చు. కానీ విపత్తు నిర్వహణకు కూడా ఆర్మీలాంటి దళాన్ని ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తే మంచిది. భూకంపాలు, అగ్నిప్రమాలు, వరదలు లాంటి ప్రమాదాల సమయాల్లో తక్షణం స్పందించేలా శిక్షణ ఇవ్వాల్సి ఉంటుంది. దేశంలో ఎక్కడ ఏ మూల ప్రమాదం జరిగినా సహాయక చర్యలకు దిగేలా తీర్చిదిద్దాలి. ఇలాంటి దళాలను ఏర్పాటు చేయడంతో పాటు, ఆర్థిక సంపత్తిని కూడా కట్టిబెడితే మంచిది. దీనిద్వారా విపత్తు నిర్వహణతో పాటు, నిరుద్యోగ సమస్యకూడా కొంతమేర తీరవచ్చు. ఈ దిశగా ఆలోచనలు చేసి ఆచరణకు సిద్దపడాలి. అప్పుడు ఎక్కడ ఏ ఉపద్రవం వచ్చినా రంగంలోకి దిగేలా అవకాశం ఉంటుంది. విపత్తు నిర్వహణ అన్నది ఉమ్మడి వ్యవహారంగా ఉంటనే ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు తక్షణం ఆదుకునేలా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. దీనికి ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటు చేసుకోవాలి. ప్రత్యేకంగా నిధులను సమకూర్చాలి. లేదా కేంద్ర,రాష్ట్రాలు ఉమ్మడిగా నిధులు సమకూర్చాలి. అలాగే దీనిని సైన్యంలో ఒక భాగంగా చేస్తే మంచి ఫలితాలు వస్తాయి. భారత్ లాంటి దేశానికి ఇది తక్షణావసర మని పాలకులు గుర్తించాలి. ఇప్పటివరకు జరిగిన అనేక విప్తతులను దృష్టిలో పెట్టుకుని తగిన తర్ఫీదు ఇచ్చి స్వయం శక్తిగా దీనిని రూపొదించాలి. దేశంలో ఎక్కడ ఏ మూలన ఎలాంటి ఉపద్రవం వచ్చిపడినా తక్షణం రంగంలోకి దిగేలా అన్ని రాష్ట్రాల్లో సన్నద్దంగా ఉండేలా చూడాలి. ప్రస్తుత వ్యవస్థలో ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షితంగా బయటకు తీసుకురావడంలో కేంద్ర, రాష్ట్ర విపత్తు, సహాయక బృందాలు ప్రశంస నీయమైన కృషిచేస్తున్నాయి. అయితే ఇందులో ప్రధాన భూమిక రాష్ట్రాలదిగానే ఉంటోంది. అలాగాకుండా ప్రకటిత పటిష్ట వ్యవస్థ ఉంటే సాయం కోసం కేంద్రంవైపు చూడాల్సిన ఆగత్యం రాదు. ఇప్పటికే స్వచ్ఛంద సంస్థలు, సహకార సంఘాలు, చలన చిత్ర పరిశ్రమ, ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజలు ఉదారంగా ముందుకు వచ్చి విరాళాలందిస్తున్నారు. అయితే ఏటా ఎక్కడో ఓ చోట ఇలాంటి విపత్తులు సర్వ సాధారణం గా మారిన దశలో ప్రత్యేక,శాశ్వత ఏర్పాటు అవసరాన్ని గుర్తించాలి. అసాధారణ వరదలు కావడంతో పెద్దయెత్తున ఆస్తినష్టం కలిగించాయి. ఇటీవలి వరదల్లో వేల ఎకరాల్లో పంటలు తుడిచి పెట్టుకునిపోయాయి. రాష్ట్ర విపత్తుల నిర్వహణ, సహాయక అథారిటీని పటిష్ట పరచినప్పటికీ ఇప్పుడు సంభవించిన విపత్తు అసాధారణమైనది. దీనిని ఎదుర్కోవడం అంత తేలికేమీ కాదు. అయినా, పరిస్థితి తీవ్రతకు మించిన వేగంతో ప్రభుత్వం కదిలింది. నదికి ఇరువైపులా వున్న ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసింది. ఇకపోతే విపత్త బృందం ఉంటే నష్టం అంచనా కూడా వెంటనే గుర్తించ వచ్చు. అలాగే వెంటనేనష్టంఅంచనాలు కూడా జరిగిపోవాలి. సహాయక చర్యలతో పాటు పునరావాస చర్యల్లో కూడా ఈ బృందాలు పాల్గొనేలా చేయాలి. ఇలా చేస్తే మంచి ఫలితాలతో పాటు సకాలంలో సాయం అందగలదు. అలాగే పునరావాసం, సహాయం కూడా విపత్తుల్లో భాగం కావాల్సి ఉంది.

# ఒక్క రోజే 7 వేల మంది రిటైర్మెంట్...

నెల్లూరు, ఆగస్టు 2 ,జులై 31 ఒక్క రోజులోనే దాదాపు ఏడు వేలమంది ప్రభుత్వ ఉద్యోగులు పదవీ విరమణ చేశారు. రెండేళ్ల క్రితం ఉద్యోగుల పదవీ విరమణ తర్వాత ఆర్థిక ప్రయోజనాలను చెల్లించడానికి తీవ్ర ఇక్కట్లకు గురవుతున్న సమయంలో జగన్ ప్రభుత్వం రెండేళ్ల నిర్బంధ సర్వీస్ పొడిగింపు అమలు చేశారు. ఉద్యోగులు స్వచ్ఛంధ పదవీ విరమణ చేసినా రెండేళ్ల తర్వాతే పదవీ విరమణ ప్రయోజనాలు అందిస్తామని నిబంధన విధించారు. జులై 31 కావడంతో ఒకేసారి భారీగా ప్రభుత్వ ఉద్యోగులు పదవీ విరమణ చేశారు. గత జనవరి నుంచి ఉద్యోగుల పదవీ విరమణ మొదలైనా ఇంత భారీ సంఖ్యలో రిటైర్మెంట్‌లు కావడం ఇదే తొలిసారి. 2022లో తీవ్ర ఆర్థిక ఒడిదుడుకులు ఎదుర్కొంటున్న ఏపీ సర్కారు ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించలేని పరిస్థితుల్లో సర్వీసును రెండేళ్లు పొడిగించింది. 2024 జనవరితో రెండేళ్ళ పొడిగింపు కూడా ముగిసింది. జనవరి 31నుంచి ఉద్యోగుల రిటైర్మెంట్ మొదలైంది. పదవీ విరమణ చేసిన మూడు నెలల నుంచి ఆర్నెల్లలోపు వారికి సెటిల్మెంట్ చేస్తున్నారు. సర్వీస్ పూర్తైన ఉద్యోగుల్లో ఎక్కువ మంది జులైలో పుట్టిన వారు కావడంతో ఒకేసారి 31వ తేదీన రిటైర్ అయ్యారు. నాలుగేళ్ల క్రితం పదవీ విరమణ చేయాల్సిన వారు ఇప్పుడు పదవీ విరమణ చేస్తున్నారు. రాష్ట్ర విభజన తర్వాత 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఉద్యోగులకు పదవీ విరమణ వయసును 58 ఏళ్ళ నుంచి 60ఏళ్లకు పొడిగించారు. ఆ తర్వాత జగన్ హయంలో 62ఏళ్లకు పొడిగించారు. ఓ దశలో ఉద్యోగుల పదవీ విరమణ వయసును 63ఏళ్లకు 65ఏళ్లకు పెంచాలని కూడా జగన్ ప్రయత్నించారు. ఉద్యోగుల వ్యతిరేకతతో ఆ ప్రయత్నాలు విరమించుకున్నారు. ఏపీలో ప్రభుత్వ ఉద్యోగుల జీతాల చెల్లింపుకు గత కొన్నేళ్లుగా జాప్యం జరుగుతోంది. నవరత్నాల్లో భాగంగా సంక్షేమ కార్యక్రమాలకు నగదు బదిలీ చేయడానికి వైసీపీ ప్రభుత్వం ప్రాధాన్యమిచ్చింది. సంక్షేమ పథకాల్లో భాగంగా ప్రతి నెల ఒకటో తేదీన లబ్ధిదారులకు పెన్షన్ల నగదును పంపిణీ చేసేవారు. ఇతర నగదు బదిలీ పథకాలు, సంక్షేమ పథకాలకు ప్రాధాన్యమిచ్చిన ప్రభుత్వం ఉద్యోగుల జీతాల చెల్లింపుకు తర్వాత స్థానం ఇచ్చింది. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే కోవిడ్ ముంచుకు రావడం, దాదాపు రెండేళ్ల పాటు దాని ప్రభావం కొనసాగింది. ఈ క్రమంలో రాష్ట్రం ఆర్థికంగా తీవ్ర ఒడిదడుకుల్ని ఎదుర్కొన్నా నగదు బదిలీ పథకాలు, నవరత్నాల పేరిట సంక్షేమ పథకాలు మాత్రం కొనసాగాయి. ఈ క్రమంలో జీతాలు, పెన్షన్ల చెల్లింపు గణనీయంగా ఆలస్యమయ్యేది. ఉద్యోగుల జీతాలు, పెన్షన్లు ఆలస్యం కావడంతో గ్రూప్ సి,డి ఉద్యోగులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పెన్షనర్లు కూడా ఖాతాల్లో ఎప్పుడు జమ అవుతాయోనని పడిగాపులు పడాల్సి వచ్చేది. ఎన్నికలకు ఆర్నెల్లు ముందు నుంచి పెన్షనర్లకు మాత్రం సకాలంలో నగదు జమ చేస్తూ వచ్చారు. రాష్ట్రంలో ఎలక్షన్ కోడ్ అమల్లోకి రావడంతో కొత్త పథకాలు, పాత పథకాలకు నగదు బదిలీలకు మార్చిలో బ్రేకులు పడ్డాయి. దీంతో ఉద్యోగులకు వేతనాల చెల్లింపుకు ప్రాధాన్యత ఇచ్చారు. రాజకీయ ఒత్తిళ్లు లేకపోవడం, ఎన్నికల సంఘం పర్యవేక్షణలో పాలన సాగడంతో ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జీతాలను చెల్లించారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం 14.76లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు. వీరిలో 4,20,000 మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో మరో లక్షా 28వేల మంది ఉద్యోగులు ఉన్నారు. ప్రభుత్వంలో విలీనమైన ఏపీఎస్ ఆర్టీసీలో 53వేల మంది ఉద్యోగులు ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి నేరుగా జీతాలు అందుకున్న వారు ఆరులక్షల మంది ఉద్యోగులు ఉన్నారు.

ఏపీలో సర్వీస్ పెన్షనర్లు 3.58లక్షల మంది ఉన్నారు. సర్వీస్ పెన్షన్లపై ఆధారపడి ఫ్యామిలీ పెన్షన్ అందుకునే వారు మరో లక్ష మంది ఉన్నారు. ఇలా ప్రభుత్వ పెన్షనర్లు 4.58లక్షల మంది ఉన్నారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు లక్షా 20వేల మంది వరకు ఉన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులు 80వేల మంది, అంగన్ వాడీ వర్కర్లు, సహాయకులు మరో లక్షమంది ఉన్నారు. హోమ్ గార్డులు 15వేల మంది ఉన్నారు. మొత్తం అన్ని శాఖల్లో కలిపి 14.76లక్షల మంది ప్రభుత్వం నుంచి జీతాలు, పెన్షన్లు అందుకుంటున్నారు. వరుసగా ఐదో నెలలో కూడా ఒకటో తేదీన జీతాలు చెల్లిస్తున్నారు. ఏప్రిల్, మే , జూన్, జులైలో ఉద్యోగులు, పెన్షనర్లకు ఒకటో తేదీన జీతాలు, పెన్షన్లు చెల్లించారు. ఒకటో తేదీన జీతాలు రావడంతో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా జీతాలు ఎప్పుడు వస్తాయో తెలియక సతమతం అయ్యేవారిమని, నెలవారీ ఖర్చులకు డబ్బులు కూడా ఉండేవి కాదని గుర్తు చేస్తున్నారు.

# కత్తిమీద సాము...

### నామినేటెడ్ పోస్టులపై ఆచితూచి అడుగులు

విజయవాడ, ఆగస్టు 2, ఆంధ్రప్రదేశ్‌లో కూటమి పార్టీలు తమ విజయం కోసం కృషి చేసిన క్యాడర్ కు పదవులు ఇచ్చేందుకు కసరత్తులు ప్రారంభించాయి. రెండు నెలల్లోగా విడతల వారీగా పోస్టులను క్యాడర్ కు ఇచ్చేయాలని మూడు పార్టీలు నిర్ణయించుకున్నాయి. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నానినేటెడ్ పోస్టుల భర్తీని విడతల వారీగా చేపట్టాలని చంద్రబాబు, పవన్ కల్యాణ్, పురందేశ్వరి ఇప్పటికే ఓ నిర్ణయానికి వచ్చారు. ఈ క్రమంలోనే మూడు పార్టీల్లోనూ పార్టీ కోసం పని చేసిన నేతలు, కార్యకర్తల సమాచార సేకరణ దాదాపుగా పూర్తి చేశారు. కూటమలో భాగంగా మూడు పార్టీల్లోని కీలక నేతలు పోటీ చేయలేకపోయారు. టిక్కెట్లు త్యాగం చేసిన వారికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. ఎన్నికల్లో తక్కువ సీట్లే ఇచ్చినా సర్దుకుపోయామని.. నామినేటెడ్ పోస్టుల్లో కచ్చితంగా ప్రయార్టీ లభిస్తుందని జనసేన నేతలు ఆశ పడుతున్నారు. తమకు కూడా ప్రాధాన్యత ఉంటుందని బీజేపీ అంచనాలో ఉంది. కూటమి పార్టీలకు నామినేటెడ్ పోస్టుల పంపిణీకి ఫార్ములాను రూపొందించారు. టిడిపి ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాల్లో 30 శాతం జనసేన, 10 శాతం బిజెపి కార్యకర్తలకు, బిజెపి ఎమ్మెల్యే ఉన్న స్థానాల్లో టిడిపికి 50 శాతం, బిజెపి, జన సేనలకు 50 శాతం నామినేటెడ్ పోస్టులు కేటాయించాలని భావిస్తున్నరు. టీడీపీ ఎమ్మెల్యేలు ఉన్న చోట్ల అరవై శాతం టీడీపీకి , ముప్పై శాతం జనసేనకు, పది శాతం బీజేపీకి ఇవ్వాలనుకుంటున్నారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్లు ఆశించి నిరాశకు లోనైన నాయకులు టీడీపీ, జనసేన పార్టీల్లో చాలా మందే ఉన్నారు. వీరిలో పలువురు నామినేట్ పోస్టుల కోసం పోటీపడుతున్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న నామినేటెడ్ పోస్టులతో పాటు వివిధ శాఖల్లో సుమారు 95 కార్పొరేషన్ ఛైర్మన్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు సమాచారం. 2014-19 టిడిపి అధికారంలో ఉన్న సమయంలో బిజెపికి, జనసేనకు ఎలాంటి కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు ఇవ్వలేదు. జనసేన కూడా ప్రత్యక్షంగా ఎన్నికల్లో పోటీ చేయకపోవడంతో ఈ ప్రస్తావన కూడా రాలేదు. ఇప్పుడు కూటమిలో ఎవరికి ఏం కేటాయిస్తారనేది వేచిచూడాల్సి ఉంది. టిడిపిలో నామినేటెడ్ పోస్టులు కోరుతున్న వారిలో ఆశావహులు భారీగానే ఉన్నారు. పార్టీ విజయం కోసం పని చేసిన వారికే మాత్రమే పదవులు ఇస్తారు. త్యాగం చేసిన మాజీ మంత్రులు, సీనియర్ నాయకులు కూడా నామినేటెడ్ పోస్టులను దక్కించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే టిడిపి కార్యాలయంలో ఆశావహులు దరఖాస్తులు ఇచ్చారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో పార్టీకి ఎవరు ఎలా పనిచేశారన్న అంశం ప్రాతిపదికగా అంతర్గతంగా ర్యాంకులు ఇస్తున్నారు. ఇందుకు అనుగుణంగా పదవుల్లో అవకాశం ఇవ్వాలని నిర్ణయించారు. ఆశావహుల నుంచి వచ్చిన దరఖాస్తులను తొలుత టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్క్రూటినీ చేస్తారని టిడిపి నాయకులు చెబుతున్నారు. అనంతరం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు తుది నిర్ణయం తీసుకుంటారని అంటున్నారు. మొత్తంగా కూటమి ప్రభుత్వంలో నామినేటెడ్ పదవుల పంపకం అంత తేలికగా అయ్యే అవకాశాలు కనిపించడం లేదు.

# దేశాన్ని ముక్కలు చేయడమే కాంగ్రెస్ విధానం : రాహుల్ వ్యాఖ్యలపై కంగనా రనౌత్ ఫైర్

న్యూఢిల్లీ: తనపై దాడులకు ఈడీ సిద్ధమవుతున్నదని, లోక్‌సభలో తాను చేసిన చక్రవ్యూహం ప్రసంగం కొందరికి నచ్చలేదని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయి. రాహుల్ గాంధీ వ్యాఖ్యల నేపథ్యంలో విపక్షాలు ఆయనకు బాసటగా నిలిచాయి. తాము రాహుల్ వెన్నంటి నిలుస్తామని సంఘీభావం ప్రకటించాయి. అయితే రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీ, బాలీవుడ్ క్వీన్ కంగనా రనౌత్ విరుచుకుపడ్డారు. రాహుల్




వ్యాఖ్యలు అర్ధరహితమని ఆమె పేర్కొన్నారు. రాహుల్ గురించి ఏం చెప్పగలం..ఆయన అర్ధం పర్ధం లేని మాటలపై ఏం మాట్లాడతం..నాకైతే ఆయన ఏమన్నారో అర్ధం కాలేదని కంగనా వ్యాఖ్యానించారు. దేశం గురించి రాహుల్ మాట్లాడిన మాటలు సరైనవి కాదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ నేతలు తాము లాభపడేం దుకు దేశాన్ని ముక్కలుగా విభజిస్తా రని, వారి మనస్తత్వం అదేనని అనురాగ్ ఠాకూర్ చెప్పిన మాటలను కంగనా రనౌత్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ హయాం నుంచే ఇలా జరుగుతున్నదని ఆమె ఆరోపించారు. మరోవైపు కేంద్ర ప్రభుత్రం విపక్ష నేతలపై కేంద్ర దర్యాప్తు ఏజెన్సీలను ఉసిగొల్పి దాడులు చేయిస్తోందని, ఈ బెదిరింపులకు రాహుల్ గాంధీ భయపడరని కాంగ్రెస్ నేత మాణికం ఠాగూర్ స్పష్టం చేశారు. పార్లమెంట్‌లో రాహుల్ గాంధీ మోదీ సర్కార్ లక్ష్యంగా చక్రవ్యూహం వ్యాఖ్యలతో విరుచుకుపడిన క్రమంలో రాహుల్‌పై దాడికి తెగబడాలని ప్రభుత్వం భావిస్తోందని ఆరోపించారు. మోదీ, బీజేపీ ప్రభుత్వం తొలి పదేండ్లలో ఈడీ, సీబీఐ, ఐటీని దుర్వినియోగం చేసి విపక్ష నేతల ప్రతిష్టను మంటగలిపేందుకు ప్రయత్నించడం అందరికీ తెలిసిందేనని అన్నారు. ప్రజలు బీజేపీని పక్కనపెట్టి మెజారిటీ తగ్గించారని, 303 సీట్ల నుంచి కాషాయ పార్టీ సంఖ్యా బలం 240కి పడిపోయిందని గుర్తుచేశారు. టీడీపీ, జేడీ(యూ) మద్దతుతో వారు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని చెప్పారు. మోదీ సారధ్యంలోని ప్రస్తుత ప్రభుత్వం బలహీనమైనదని, మోదీ బలహీన ప్రధాని అన్నది అందరికీ తెలిసిందేనని తెలిపారు.

# శ్రీ చైతన్యలో కొత్తగా ఏర్పాటు అయిన స్కూల్ క్యాబినెట్

తాడేపల్లిగూడెం, తాడేపల్లిగూడెం రూరల్ మండలం చిన్నతాడేపల్లి లోని శ్రీ చైతన్య పాఠశాల యందు విద్యార్థులకు ఎన్నికలు నిర్వహించారు. ముందుగా ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన ప్రకటన, నామినేషన్ ప్రక్రియ, ఉపసంహరణ మరియు ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రక్రియలో భాగంగా గురువారం ఎన్నికలు నిర్వహించగా నేడు వాటి ఫలితాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి ప్రసాద్ తెలియజేశారు. మొత్తం 10 విభాగాలలో అనగా హెడ్ బాయ్, హెడ్ గర్ల్, డిప్యూటీ హెడ్ బాయ్, డిప్యూటీ హెడ్ గర్ల్, స్పోర్ట్స్ కెప్టెన్, సాంస్కృతిక విభాగాల కెప్టెన్, మరియు మరో నాలుగో విభాగాలకు చెందిన కెప్టెన్లు ఇందులో ఎన్నిక కాబడ్డారు. హెడ్ బాయ్ గా తొమ్మిదో తరగతికి చెందిన సిరాపు ఆశిష్, హెడ్ గర్ల్ గా 9వ తరగతి కి చెందిన భవ్య సహస్ర, ఎన్నికైనట్లు ప్రిన్సిపల్ ప్రసాద్ తెలియజేశారు. బాల్యం నుండే దేశంలో జరిగే సార్వత్రిక ఎన్నికలను వాటి నిర్వహణపై అవగాహన కల్పించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని భవిష్యత్తులో భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడానికి ఈ ఎన్నికలు సహకరిస్తాయని ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ తెలియజేశారు. పాఠశాల డీన్ నాగార్జున, సి బ్యాచ్ ఇంచార్జ్ సత్యనారాయణ ఈ ఎన్నికల ప్రక్రియను ఉపాధ్యాయుల సహాయ సహకారాలతో నిర్వహించారు. నేడు వెలువడిన ఎన్నికల ఫలితాలను ప్రధానోపాధ్యాయులు అసెంబ్లీ సమావేశంలో విద్యార్థులకు తెలియజేసారు.

# వైసీపీకి మరో అగ్ని పరీక్ష



విశాఖపట్టణం, ఆగస్టు 2 అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత రెండు నెలల్లోనే వైసీపీ అత్యంత కఠినమైన పరీక్షను ఎదుర్కోబోతోంది. అదే విశాఖ స్థానిక సంస్థల ఉపఎన్నిక. జనసేనలో చేరడంతో ఎమ్మెల్సీగా ఉన్న వంశీ కృష్ణ శ్రీనివాస్ మీద అనర్హతా వేటు వేశారు. ఆయన ఎమ్మెల్యేగా కూడా గెలవడంతో ఉపఎన్నిక అనివార్యమయింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసింది. ఆగస్టు 6న నోటిఫికేషన్ విడుదల కానుంది. ఆ రోజు నుంచి ఆగస్టు 13 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. 14న పరిశీలన జరుగుతుంది. విశాఖ స్థానిక సంస్థల ఓటర్లలో వైసీపీకి భారీ ఆధిక్యత ఉంది. విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానంలో మొత్తం 841 ఓట్లు ఉన్నాయి. ఇందులో వైసీపీకి 615 ఓట్లు ఉండగా, అధికార పార్టీ టీడీపీకి కేవలం 215 మాత్రమే ఉన్నాయి. 2020లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలను టీడీపీ బహిష్కరించింది. సంఖ్యాపరంగా చూస్తే వైసీపీ గెలుపు సునాయాసం. ఇతర పార్టీలు పోటీలో నిబలడేందుకు కూడా ఆసక్తి చూపవు. కానీ మారిన రాజకీయ పరిస్థితుల్లో వైసీపీ గెలుపుపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో భారీ ఓటమి తర్వాత వైసీపీకి గడ్డు పరిస్థితి ఎదురవుతోదం?. విశాఖలో పలువురు కార్పొరేటర్లు వైసీపీకి రాజీనామా చేసి టీడీపీ, జనసేనల్లో చేరిపోయారు. అదేవిధంగా ఎన్నికలకు ముందు కొంతమంది ఎంపీటీసీలు, సర్పంచ్ లు, జడ్పీటీసీలు టీడీపీ గూటికి చేరారు. కానీ మెజార్టీ ఓటర్లు పార్టీలోనే ఉన్నారని.. వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. అందుకే కార్పొరేటర్లను ముందస్తుగా క్యాంపులకు తరలిస్తున్నారు. ఇంకా నెల రోజుల వరకూ ఓటింగ్ కు సమయం ఉన్నా.. ముందు జాగ్రత్తగా ఎంత ఖర్చు అయినా భరించి ఓటర్లను కాపాడుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానంలో పోటీకి అభ్యర్థి కూడా కీలకమే. ముఖ్యంగా ఓటర్లను సంతృప్తి పరిచేలా అర్థిక సామర్థ్యం ఉన్న నేత అవసరం. వైసీపీ నుంచి గుడివాడ అమర్నాథ్ పేరు వినిపించింది. అయితే తాను ఎమ్మెల్యేగా ఓడిపోయి ఆర్థికంగా చితికిపోయి ఉన్నానని ఆయన వెనుకడుగు వేశారని అంటున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో వైసీపీ తరపున పోటీ చేయడానికి కాస్త బలమైన నేపథ్యం ఉన్న నేతలు ముందుకు రావడం కష్టమే. అయినా వైసీపీ హైకమాండ్ సరైన అభ్యర్థిని నిలబెట్టేందుకు ఏర్పాట్లు చేస్తుంది. ఇక కూటమి అభ్యర్థి ఎవరన్నది ఇంకా ప్రచారంలోకి రాలేదు. జనసేన పార్టీకి కేటాయిస్తారా లేకపోతే సీట్ల కేటాయింపులో అవకాశం దక్కని టీడీపీకి చెందిన సీనియర్ నేతలకు చాన్సిస్తారా అన్నది తేలాల్సి ఉంది. ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయిన తర్వాత మహబూబ్ నగర్ స్థానిక సంస్థ ఎమ్మెల్సీ ఉపఎన్నిక వచ్చింది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కాంగ్రెస్ లో చేరి ఎమ్మెల్యేగా గెలవడంతో ఆ ఉపఎన్నిక వచ్చింది. సీఎం రేవంత్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నా బీఆర్ఎస్ తన ఓటర్లను కాపాడుకుని .. ఆ ఎమ్మెల్సీ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఇదే స్ఫూర్తితో గెలవాలని వైసీపీ అనుకుంటోంది. ముందుగానే ఓటర్లను క్యాంపులకు తరలిస్తోంది.

# ధర్మాన బ్రదర్స్ రాజకీయ సన్యాసం

శ్రీకాకుళం, ఆగస్టు 2 శ్రీకాకుళం జిల్లా రాజకీయాల్లో తమదైన ముద్ర వేసిన ధర్మాన సోదరులు పొలిటికల్ రిటైర్మెంట్ గురించి సీరియస్ గా ఆలోచిస్తున్నట్లుగా తెలుస్తోంది. వైసీపీ తరపున పోటీ చేసి ఇద్దరూ ఘోరంగా ఓడిపోయారు. వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఇద్దరూ మంత్రులుగా చేశారు. మొదట ధర్మాన కృష్ణదాసు.. తర్వాత ధర్మాన ప్రసాదరావు మంత్రులుగా చేశారు. ఇద్దరూ ఎన్నికల్లో ఘోర పరాజయం పాలయ్యారు. ఈ కారణంతో ఇద్దరూ సైలెంట్ అయిపోయారు. వారి వారి నియోజకవర్గాల్లో వైసీపీ కార్యక్రమాలు చేపట్టడం లేదు. జగన్ తో సమావేశాల్లోనూ ఎక్కడా కనిపించడం లేదు. ధర్మాన ప్రసాదరావు రాజకీయాల్లో కృష్ణదాసు కంటే సీనియర్. ఆయన 1989లో మొదటి సారి నరసన్నపేట నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. మొత్తంగా నాలుగు సార్లు గెలిచారు. మూడు సార్లు మంత్రిగా ఉన్నారు. రాష్ట్రంలోనే సీనియర్ నేతగా పేరు పొందారు. రాష్ట్ర విభజన తర్వాత ఆయన రాజకీయ పయనం గందరగోళంగా మారింది. ఆయన కంటే ముందే ఆయన సోదరుడు కృష్ణదాస్ జగన్ వెంట నడిచారు. దాంతో ఆయనకే వైసీపీలో ప్రాధాన్యం లభించింది. ఆ తర్వాత మరో ఆప్షన్ లేకపోవడంతో ధర్మాన కూడా వైసీపీలో చేరారు. శ్రీకాకుళం నుంచి ఓ సారి గెలిచి రెండు సార్లు ఓడిపోయారు. గత ఎన్నికల్లో మంత్రిగా ఉండి కూడా యాభై వేల ఓట్ల తేడాతో ఓడిపోవడంతో ఆయన నిరాశకు గురయ్యారు. నిజానికి ధర్మాన ప్రసాదరావు ఈ ఎన్నికల్లో పోటీ చేయాలనుకోలేదు. తన వారసుడికి అవకాశం ఇవ్వాలని జగన్ పై ఒత్తిడి తెచ్చారు. కానీ జగన్ మాత్రం ధర్మాన ప్రసాదరావునే పోటీ చేయాలని ఒత్తిడి చేశారు. చివరికి పోటీ చేసి పరాజయం పాలయ్యారు. ఎన్నికలకు ముందే తాను పోటీ చేయలేను అన్నానని జగన్ ఒత్తిడి మేరకే పోటీ చేస్తున్నానని చెప్పుకొచ్చేవారు. ఇది ప్లస్ అయిందో.. మైనస్ అయిందో కానీ ఓడిపోయిన తర్వాత సైలెంట్ అయిపోయారు. ధర్మాన కృష్ణదాసు కూడా తన వారసుడ్ని ఎన్నికల్లో నిలబెట్టాలని అనుకున్నారు. కానీ అవకాశం లభించలేదు. టీడీపీ కూటమి భారీ విజయంతో వైసీపీకి ఇక భవిష్యత్ ఉంటుందా లేదా అన్న అనుమానం సిక్కోలు వైసీపీ నేతల్లో ప్రారంభమయింది. దానికి కారణం భారీగా వచ్చిన మెజార్టీలే. సంక్షేమ పథకాల ప్రభావం అసలేమీ లేకపోవడం వారిని ఆశ్చర్యపరిచింది. అందుకే రాజకీయ భవిష్యత్ పై ఆశలు వదిలేసుకున్నారని అంటున్నారు. కుదిరితే తమ వారసుల్ని టీడీపీ లేదా జనసేనల్లోకి పంపించడం మంచిదని అనుకుంటున్నట్లుగా చెబుతున్నారు. శ్రీకాకుళం జిల్లా వైసీపీ నేతల్లో ఒక్క దువ్వాడ శ్రీనివాస్ తప్ప ఎవరూ వైసీపీ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ముందుకు రావడం లేదు.

# ప్రహసనంగా మారిన ఉచిత ఇసుక



గుంటూరు, ఆగస్టు 2 ఆంధ్రప్రదేశ్‌లో గత ఐదేళ్లుగా ఇసుక విక్రయాల్లో అమలు చేసిన విధానాలతో నిర్మాణ రంగం కుదేలైంది. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇసుక విక్రయాలను నిలిపివేసి ఉచిత ఇసుక పథకాన్ని ప్రారంభించింది. రాష్ట్రంలో అందుబాటులో ఉన్న 43 మెట్రిక్ టన్నుల ఇసుకను ప్రజలకు ఉచితంగా అందిస్తున్నట్టు ప్రకటించింది. ఈ పథకాన్ని ఆర్భాటంగా ప్రకటించినా ఆచరణలో జనాలకు మాత్రం ఏ మాత్రం ప్రయోజనం దక్కడం లేదు.

పట్టణాలు, నగరాల్లో ధరల్లో ఏమాత్రం వ్యత్యాసం రాలేదు. గత మే నుంచి ఒకే రకమైన ధరలు కొనసాగుతున్నాయి. ఏపీ ప్రభుత్వ పాలసీలో ఉన్న లోపభూయిష్టమైన విధానాలే దీనికి అసలు కారణంగా కనిపిస్తోంది. కృష్ణానదికి పొరుగున ఉన్న విజయవాడ వంటి నగరంలో నాలుగున్నర టన్నుల ట్రాక్టర్ ఖరీదు రూ.5వేలు పలుకుతోంది. ఆరు చక్రాల టిప్పర్ ఖరీదు రూ.15వేలుగా ఉంది. నగరంలోని చాలా ప్రాంతాలకు టిప్పర్లు వెళ్లే అవకాశం లేకపోవడంతో ఇసుకను తప్పనిసరిగా ట్రాక్టర్లలో రవాణా చేయాల్సి వస్తోంది. ఫలితంగా వినియోగదారుడికి చేరే సరికి ఇసుక ఖరీదు భారీగా పెరిగిపోతోంది.ఐదేళు ్లగా ఆవురావురుమంటూ ఉన్న చోటామోటా నేతలు ప్రభుత్వం మారగానే ఇసుక రీచ్‌లను తమ గుప్పెట్లోకి తీసుకోవడంలో సఫలం అయ్యారు. గతంలో జేపీ వెంచర్స్ పేరిట డ్రామా నడిస్తే ప్రస్తుతం ఉచితం పేరుతో మరో డ్రామా నడుస్తోంది. ఏ నియోజక వర్గంలో ఇసుక రీచ్‌లు ఉంటే ఆ నియోజక వర్గ ప్రజాప్రతినిధులే ఇసుక విక్రయాలను శాసిస్తున్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు పదేపదే ఇసుక విక్రయాల్లో వేలు పెట్టొద్దని చెబుతున్నా దానిని వినిపించుకునే స్థితిలో ఆ పార్టీ నాయకులు లేరు. ఐదేళ్లు కష్టపడ్డాం, ఇప్పుడు తమ వంతు వచ్చిందనే ఉద్దేశం చాలా చోట్ల కనిపిస్తోంది. గత వారం పది రోజులుగా కృష్ణాజిల్లాలో జరుగుతున్న ఘటనలే దీనికి అద్దం పడుతున్నాయి. జగ్గయ్యపేట, నందిగామ, కంచికచర్ల ప్రాంతాల్లో ఇసుక డంప్‌లను స్థానిక నాయకులు గుప్పెట్లో పెట్టుకున్నారు.ఏపీలో ప్రధానంగా కృష్ణా నది పరివాహక ప్రాంతంలో లభించే ఇసుకకు హైదరాబాద్ వరకు డిమాండ్ ఉంటుంది. జగ్గయ్యపేట నుంచి హైదరాబాద్‌కు తరలిపోయే ఇసుక లారీలకు లెక్క కూడా ఉండదు. వీటిని కట్టడి చేయడంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైంది.

లోడింగ్ అసలు సమస్య?

ఇసుక ధరలు తగ్గకపోవడానికి అసలు కారణం రీచ్‌లలో తగిన ఏర్పాట్లు లేకపోవడమే ప్రధాన కారణంగా కనిపిస్తుంది. ఇసుక అమ్మకాలను నియంత్రించే ఏర్పాట్లు ఎక్కడా పక్కాగా జరగలేదు. మైనింగ్ శాఖ కూడా ప్రభుత్వ పెద్దల్ని మభ్య పెట్టడంలో విజయం సాధించింది.ఇసుక ఉచితం, ఎవరైనా తీసుకెళ్లొచ్చని చెప్పినా ఎవరికి వారు రీచ్‌లలో ఇసుకను తీసుకెళ్లే పరిస్థితులు ఉండవు. వినియోగదారుడు నేరుగా ఇసుకను రీచ్ నుంచి తెచ్చుకునే అవకాశమే ఉండదని ప్రభుత్వం ఇప్పటికీ గుర్తించలేదు. ఉద్దేశపూర్వకంగానే ఈ సమస్యను గుర్తించడం లేదనే విమర్శలు కూడా ఉన్నాయి. ఉచిత ఇసుక పేరుతో కావాల్సిన వారికి ఆజమాయిషీ కట్టబెట్టేందుకే నిబంధనల రూపకల్పన చేశారనే అనుమానాలు కూడా ఉన్నాయి.ఉచిత ఇసుక పాలసీ అమల్లోకి వచ్చిన తర్వాత జిల్లా కలెక్టర్లకు వాటి అమలు బాధ్యత అప్పగించారు. జిల్లా కలెక్టర్లు తమ కింద పనిచేసే జేసీలు, మైనింగ్ సిబ్బందిపై ఆధారపడటం తప్ప క్షేత్ర స్థాయిలో పరిస్థితుల్ని, మార్కెట్ మాఫియాల గురించి ఆలోచించలేదు. ప్రభుత్వం నిర్దేశించిన ఫీజుల చెల్లింపుకు విధివిధానాలు, కరెంట్ అకౌంట్ల నిర్వహణ,సీనరేజీ వసూళ్ళపై శ్రద్ధ పెట్టలేదు. దీంతో ఇప్పటికే ఇసుక వ్యాపారంలో ఆరితేరిన సిండికేట్లు మైనింగ్ సిబ్బందితో కుమ్మక్కై దందా మొదలు పెట్టేశాయి.మొదట వచ్చిన వారికి మొదట ప్రాతిపదికన ఇసుక అని చెబుతున్నా స్థానికంగా పట్టున్న వారికే మొదటి ప్రాధాన్యత దక్కుతోంది. ఇసుక తరలింపు కోసం వెళ్లే టిప్పర్లకు రోజుల తరబడి నిరీక్షణ తప్పడం లేదు. ఒక టిప్పర్‌లో 20టన్నులు తరలిస్తే దానిని నాలుగు ట్రాక్టర్లుగా విక్రయించుకోవచ్చు. ఈ క్రమంలో ఒక్కో లోడ్‌కు మూడ్రోజుల సమయం పడుతోందని గొల్లపూడికి చెందిన ఓ బిల్డింగ్ మెటిరియల్ సప్లయర్ చెప్పాడు. మూడ్రోజుల పాటు లారీ కిరాయి, డ్రైవర్ జీతభత్యాలు, డ్రైవర్ బేటా, డీజిల్ ఖర్చు కలుపుకుంటే తాము వసూలు చేసే ధర న్యాయమైనదేనని చెబుతున్నారు.ప్రభుత్వ పాలసీలో ఇసుక ఉచితం అని ఉన్నా సామాన్య ప్రజలు ట్రాక్టర్లు, టిప్పర్లను ఎక్కడి నుంచి తెచ్చుకోగలరని దళారులు చెబుతున్నారు. ఇసుక ధర తగ్గాలంటే రీచ్‌లలలో వసూళ్లు తగ్గి లోడింగ్ వీలైనంత తక్కువ సమయంలో పూర్తి చేయడం ఒక్కటే పరిష్కారమని చెబుతున్నారు. గత ఏడాది కాలంగా ఉన్న ధరలే ప్రస్తుతం కూడా కొనసాగుతున్నాయని.. మే, జూన్ నెలలో మాత్రమే కాస్త పెరిగాయని, పాత ధరలకు ఇప్పుడున్న ధరలకు తేడా లేదని విజయవాడ నిడమానూరుకు చెందిన మరో సప్లయర్ చెప్పాడు. ఏపీలో ప్రభుత్వం మారేనాటికి 84లక్షల మెట్రిక్ క్యూబిక్ మీటర్ల ఇసుక అందుబాటులో ఉందని దానిని మొత్తం టీడీపీ నాయకులు కాజేశారని ఇటీవల వైసీపీ అధ్యక్షుడు జగన్ ఆరోపించారు. టీడీపీ కొత్త పాలసీ ప్రారంభించే నాటికి 43లక్షల క్యూబిక్ మీటర్లు మాత్రమే నిల్వలు ఉన్నాయని చంద్రబాబు చెబుతున్నారు. ఇందులో ఎవరి మాట నిజమో కానీ జనానికి మాత్రం ఇసుక తక్కువ ధరకు దొరకడం లేదు.ఆన్‌లైన్‌లో విక్రయించే ఇసుకను నేరుగా ఎవరైనా ఆంక్షలు లేకుండా బుక్ చేసుకునే సదుపాయం కల్పించాలి.

రవాణా ఛార్జీలను ప్రభుత్వమే నిర్ణయించాలి. స్టాక్ పాయింట్ లేదా రీచ్ నుంచి ఎంత దూరానికి ఎంత చెల్లించాలనే ధరను పట్టణాలు, మునిసిపాలిటీలు, సెమీ అర్బన్, రూరల్ ప్రాంతాల వారీగా ధరలను నిర్ణయించాలి.

ఇసుక బుక్ చేసుకున్న తర్వాత గరిష్టంగా 24 గంటల్లోగా డెలివరీ జరిగేలా వ్యవస్థను ఏర్పాటు చేయాలి.

ఇసుక తరలింపులో దళారుల ప్రమేయాన్ని పూర్తిగా నియంత్రించాలి.

ఇసుకను అధిక ధరలకు విక్రయించినా, అక్రమంగా నిల్వ చేసిన వారిపై కఠిన చర్యలు, జరిమానాలు విధించడంతో పాటు వాటిని సక్రమంగా పాటించాలి.

పట్టణాలు, కార్పొరేషన్లకు సమీపంలో ఉండే ప్రభుత్వ స్థలాల్లో స్టాక్ పాయింట్లను ఏర్పాటు చేయడం ద్వారా రవాణా భారాన్ని గణనీయంగా తగ్గించవచ్చు.

ఆన్‌లైన్‌లో ఇసుకను పొందే వ్యవస్థ మీద పక్కాగా నిఘా ఉంచాలి. ఎవరైనా స్వేచ్ఛగా ఇసుకను పొందే అవకాశం కల్పిస్తూనే దానిని దుర్వినియోగం చేస్తే చట్టపరమైన చర్యలకు బాధ్యులవుతారనే నిబంధనను బుకింగ్ సమయంలోనే స్పష్టం చేయాలి.స్టాక్ పాయింట్లలో గుత్తాధిపత్యం లేకుండా బస్టాండ్లు, రైల్వే స్టేషన్ల వద్ద పోలీసుల ఆధ్వర్యంలో నడిపే ప్రీపెయిడ్ ఆటో వ్యవస్థల తరహాలో టోకెన్ డెలివరీ మెకానిజం ఏర్పాటు చేయాలి.ఇసుక రవాణా ద్వారా దళారులు లబ్ది పొందకుండా నిరుద్యోగులకు ఉపాధి కల్పించే మార్గంగా ఉపయోగిస్తే ఎక్కువ మందికి లబ్ది కలుగుతుంది.

ఇసుక విక్రయాల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం రాకపోగా, అప్రతిష్ట మాత్రం తప్పడం లేదు. దీనిపై దిద్దుబాటు చర్యలు చేపట్టకపోతే ఉచిత ఇసుక ప్రహసనంగా మారే ప్రమాదం ఉంటుంది.

## అయినా... ఇంకా మారలేదా...

### జగన్ తీరుపై సొంత పార్టీలో గుసగుసలు

విజయవాడ, ఆగస్టు 2, వైఎస్ జగన్ ఎన్నికల్లో దారుణ ఓటమి తర్వాత కూడా మారలేదన్నది అర్థమవుతుంది. ఎదుటి పార్టీలు చేసే విమర్శలకు తగినట్లుగానే ఆయన అదే పంథాను కొనసాగిస్తున్నారు. అధికారంలో ఉన్న ఐదేళ్లు వ్యవహరించిన తీరును ఆయన కొనసాగిస్తున్నారు. కనీసం ప్రజలు ఏమనుకుంటారోనన్న స్పృహ కూడా లేకుండా పోయింది. అధికారంలో ఉన్నప్పుడు ఎవరూ బహిరంగంగా తప్పుపట్టరు. అదే ఇప్పుడు ఓడిపోయిన తర్వాత అదే రకమైన నిర్ణయాలు తీసుకుంటే మాత్రం ఖచ్చితంగా సొంత పార్టీ నుంచే వ్యతిరేకత వ్యక్తమవుతుంది. కానీ అదే పట్టనట్లు జగన్ వ్యవహరించడం చూస్తుంటే ఆయన తన తీరును మార్చుకోలేదనే అనిపిస్తుంది. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు అందరూ రెడ్డి సామాజికవర్గానికి చెందిన నేతలనే ప్రాంతాల వారీగా ఇన్‌ఛార్జులను నియమించారు. వైవీ సుబ్బారెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, అప్పుడు పార్టీలో ఉన్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మిథున్ రెడ్డిలను ప్రాంతాల వారీగా ఇన్‌ఛార్జులుగా నియమించారు. చివరకు ఎన్నికల సమయంలోనూ తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలకు మిథున్ రెడ్డి, విశాఖ ప్రాంతానికి వైవీ సుబ్బారెడ్డి, కోస్తాంధ్ర ప్రాంతానికి సజ్జల రామకృష్ణారెడ్డిని నియమించారు. అప్పట్లో టీడీపీ అధినేత చంద్రబాబు ఇదే విషయమై నేరుగా విమర్శలు కూడా చేశారు. అందరూ తన సామాజికవర్గానికి చెందిన వారికే పెత్తనం ఇచ్చారంటూ ఆయన ధ్వజమెత్తారు.తాజాగా విశాఖపట్నం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడింది. అయితే ఇక్కడ వైసీపీ ఈ సీటును గెలుచుకునేంత బలముంది. వైసీపీకి ఆరువందలకు పైగా ఓట్లు ఉండగా, టీడీపీ కూటమికి 250 ఓట్లు మాత్రమే ఉన్నాయి. గట్టిగా పోరాడితే ఎమ్మెల్సీ పదవి దక్కుతుంది. మూడేళ్ల పదవీ కాలం ఉండే ఈ ఎమ్మెల్సీ పదవికి పోటీ బాగానే ఉంది. వంశీకృష్ణ యాదవ్ వైసీపీ ఎమ్మెల్సీగా ఉండి జనసేనలోకి వెళ్లడంతో ఆయన పై అనర్హత వేటు పడటంతో ఈ ఎన్నిక అనివార్యమయింది. టీడీపీ నుంచి గండి బాబ్జీని బరిలోకి దించాలనుకుంటున్నారు. ఇప్పటికే విశాఖ కార్పొరేషన్ నుంచి పన్నెండు మంది కార్పొరేటర్లు టీడీపీలోకి జంప్ అయ్యారు. కొందరు జనసేన వైపు చూస్తున్నారన్న వార్తలు వస్తున్నాయి.ఈ నే?పథ్యంలో మళ్లీ విశాఖ ప్రాంతానికి వైవీ సుబ్బారెడ్డిని పంపించడంతో అక్కడ ఇబ్బందికరమైన వాతావరణం ఏర్పడిందంటున్నారు. ఉత్తరాంధ్ర వైసీపీలో కాకలు తీరిన నేతలున్నారు. మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్ నాథ్‌తో పాటు బూడి ముత్యాలనాయుడు వంటి వారు మాత్రమే కాకుండా లోకల్ లీడర్స్ ఉన్నారు. వారికి ఎవరికో ఈ ఎమ్మెల్సీ బాధ్యతను అప్పగిస్తే లోకల్ ఫ్లేవర్ పార్టీలో ఉండే అవకాశాలున్నాయి. కానీ వైవీ సుబ్బారెడ్డి మళ్లీ పెత్తనం చెలాయిస్తున్నారని అధికార పక్షం విమర్శించే అవకాశాలన్నాయి. ఆ ఛాన్స్ జగన్ టీడీపీ కూటమికి ఇచ్చేశారు. ఇలా జగన్ దారుణమైన దెబ్బను రాజకీయంగా చవి చూసినా ఆయన తీరులో మార్పు రాలేదన్న కామెంట్స్ వినపడుతున్నాయి. అంటే అక్కడి నేతలపై నమ్మకం లేకనే వైవీని పంపించారని ఇప్పటికే సోషల్ మీడియాలో కామెంట్స్ వినపడుతున్నాయి.

## రథసారథి కోసం కమలం కసరత్తు

హైదరాబాద్, ఆగస్టు 2 భారతీయ జనతా పార్టీ తెలంగాణ రథసారథిపై అధిష్టానం కసరత్తు తుది దశకు చేరింది. కొత్త, పాత వివాదంతో చాలా రోజులుగా తెలంగాణ కమలదళం నలిగిపోతోంది. స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలోనే జరిగే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో కమలదళపతి నియామకంపై బీజేపీ అధిష్టానం ఫోకస్? పెట్టింది. లోకల్? బాడీ ఎలక్షన్స్? లో పోటీ చేసి సగం మేర సీట్లు సాధిస్తేనే తెలంగాణలో అధికారం సాధ్యమని భావిస్తోంది. ఇటీవల జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో కార్యకర్తలను గెలిపించుకుంటామని బీజేపీ ఎంపీలు.. శపథం చేశారు. ఆలోచన ఘనంగానే ఉన్నా.. కార్యక్షేత్రంలో కమలనాథుల అడుగు ముందుకు పడలేదు.బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం చాలా మంది నేతలే పోటీ పడ్డారు. బీజేపీ ఎంపీలు ఈటల రాజేందర్?, ధర్మపురి అరవింద్?, డీకే అరుణ తోపాటు ఎమ్మెల్యే పాయల్? శంకర్?, మాజీ ఎమ్మెల్సీ రామచందర్? రావు, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, కల్వకుర్తి నుంచి ఆరు సార్లు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన ఆచారి అధిష్టానం ముందు తమ విన్నపాలు విన్నవించుకున్నారు. ఈ నేపథ్యంలోనే షార్ట్? లిస్ట్? తయారుచేసి అభిప్రాయసేకరణ కూడా పూర్తి చేసింది బీజేపీ హైకమాండ్?.కేంద్ర ప్రభుత్వంలో మంత్రిగా కిషన్? రెడ్డి కొనసాగుతున్నారు. మరోవైపు బీజేఎల్పీ నేతగా మహేశ్వర్? రెడ్డి ఉన్నారు. తాజాగా లోక్? సభలో బీజేపీ విప్?గా చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్? రెడ్డికి ఛాన్స్? దక్కింది. బీజేపీ రాష్ట్ర పగ్గాలు రెడ్డిలకు కాకుండా ఇతర వర్గాలకే కేటాయించే ఛాన్స్? ఉందనే ప్రచారం జరుగుతోంది. బీసీ వర్గం నుంచి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్?, నిజామాబాద్? ఎంపీ ధర్మపురి అరవింద్ మధ్?య తీవ్ర? పోటీ నెలకొంది. మున్నూరు కాపు సామాజిక వర్గం నుంచి ఆల్రాడీ బండి సంజయ్? కేంద్ర మంత్రిగా ఉన్న నేపథ్యంలో.. ధర్మపురి అరవింద్? కు రాష్ట్ర పార్టీ బాధ్యతలు అప్పగించడంపై అనుమానాలు తలెత్తుతున్నాయి. ఇక, ముదిరాజ్? సామాజిక వర్గం నుంచి ఈటల రాజేందర్? వైపే పార్టీ అధిష్టానం మొగ్గుచూపుతున్నట్లు సమాచారం. ఈ మేరకు పార్టీ హైకమాండ్? సంకేతాలు కూడా ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. రాష్ట్ర కార్యవర్గ సమావేశాలకు చీఫ్? గెస్ట్? గా వచ్చిన కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్?.. పార్టీలో కొత్త, పాత వివాదంపై క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు. కండువా కప్పుకున్న రోజు నుంచే పార్టీ నేతగా పరిగణిస్తామన్నారు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్?. అంతేకాదు.. ఇటీవల ఎంపీ ఈటల రాజేందర్? సమయం దొరికిన ప్రతీ సందర్భంలోనూ పార్టీ రాష్ట్ర కార్యాలయంలోనే ఉంటున్నారు.మరోవైపు, మాజీ ఎమ్మెల్సీ రామచందర్? రావు? బీజేపీ హైకమాండ్? అశీస్సులు పొందడానికి తీవ్ర స్థాయిలో ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే సంఘ పరివార క్షేత్రాల నేతలంతా రామచందర్? రావుకు మద్దతుగా నిలిచినట్లు ప్రచారం జరుగుతోంది.

## కలెక్టర్లు, ఎస్పీలతో సమావేశం

### ప్రాధాన్యాలు, లక్ష్యాలు పై యాక్షన్ ప్లాన్

విజయవాడ, ఆగస్టు 2, ఆగస్ట్ 5, 6 తేదీల్లో ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో కలెక్టర్ల సమావేశం జరగనుంది. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక తొలిసారిగా జరగనున్న ఈ సమావేశం ఈనెల 5వ తేది ఉదయం 10 గంటలకు ప్రారంభం కానుంది. రెండో రోజు ఆరో తేదీ కలెక్టర్లతోపాటు పోలీస్ సూపరిండెంట్‌లను కలిపి అడ్రస్ చేయనుంది సర్కార్. ప్రభుత్వ ప్రాధాన్యాలు, లక్ష్యాలు వివరించే ఈ కీలక సమావేశానికి కలెక్టర్లు, ఎస్పీలతో రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఏపీలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక తొలిసారిగా కలెక్టర్లతో సమావేశం అవ్వడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. ప్రభుత్వ ప్రాధాన్యాలతో పాటు లక్ష్యాలను వివరించి వాటిని చేరేందుకు అవసరమైన మెకానిజంపై చర్చించే కీలక సమావేశం ఇది. ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాలను వేగవంతంగా పూర్తి చేయాలన్న.. లబ్ధిదారులకు వాటిని సకాలంలో చెల్లించాలన్నా.. ప్రభుత్వ యంత్రాంగ పనితీరే కీలకం. గత ప్రభుత్వ హయాంలో వ్యవస్థలన్నీ నిర్లిప్తంగా, నిర్వీర్యంగా మారాయని భావిస్తున్న కూటమి ప్రభుత్వ అధినేత చంద్రబాబు నాయుడు అధికారుల్లో వేగాన్ని పెంచాల్సిన అవసరం ఉందని పదేపదే చెప్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో తమ ఉద్దేశాన్ని కూడా వెల్లడిస్తూ అధికారులు పనిచేయాల్సిన విధానాన్ని స్పష్టం చేయనుంది ప్రభుత్వం.వివిధ శాఖల వారీగా సమీక్షలతో పాటు గత ప్రభుత్వ హయంలో జిల్లాల్లో భూములు, గనులు ఇసుక, సహజ వనరుల దోపిడీపైనా ఈ సమావేశంలో కీలకంగా చర్చించనున్నారు సీఎం చంద్రబాబు. రాష్ట్ర ప్రభుత్వం సహజంగా ప్రాధాన్యాంశాలుగా తీసుకునే విద్య వైద్యం సంక్షేమం తో పాటు అభివృద్ధి కార్యక్రమాలలో అధికారుల పాత్ర పెరగాలని మరింత బాధ్యతగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి సూటిగా చెప్పే అవకాశం కూడా ఉన్నట్టు అధికారి వర్గాలు చెబుతున్నాయి. ఆయా అంశాలపై కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి పెట్టనున్నారు. పౌర సేవలు, ఫిర్యాదుల పరిష్కారం తదితర అంశాలపై కలెక్టర్ కాన్ఫరెన్స్ లో తమ వైఖరిని వెల్లడించనున్నారు సీఎం. రాష్ట్రంలో శాంతి భద్రతలపైనా ఫోకస్ చేయనున్నారు చంద్రబాబు. రెండో రోజు సమావేశంలో కలెక్టర్ల, ఎస్పీలతో జిల్లాల్లో శాంతి భద్రతలు, గంజాయి సాగు, అమ్మకాలపై కట్టడి వంటి అంశాలపై చర్చించి, భవిష్యత్ దిశానిర్దేశం చేయనున్నారు.ప్రభుత్వం ఏర్పాటై దాదాపు 50 రోజుల పూర్తి కావడం, ఇప్పటికే ఆయా ప్రభుత్వ విభాగాల ముఖ్య కార్యదర్శి తోపాటు విభాగాధిపతులు కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, ఎస్పీలు వరకు బదిలీలన్నీ దాదాపుగా పూర్తి కావడం.. పరిపాలన గాడిలో పడుతున్న క్రమంలో పాలనపై మరింత పట్టు బిగించే విధంగా చంద్రబాబు అధికారులకు దిశా నిర్దేశం చేయబోతున్నారు. పథకాలలో కీలక పాత్ర లక్ష్యాలు సాధించాలన్న సరికొత్త విధానాలని అమలు చేయాలన్నా, ముందుకు రావాల్సింది ముందుగా కలెక్టర్‌లే. ఇలాంటి కీలకమైన ఈ సమావేశాన్ని మరింత ఉత్పాదకంగా ముందుకు తీసుకెళ్లాలన్న స్ట్రాటజీతో ముఖ్యమంత్రి సన్నద్ధమవుతున్నట్టు సమాచారం.ఇందుకు సంబంధించి ఈనెల 5, 6 తేదీల్లో రెండు రోజుల పాటు రాష్ట్ర సచివాలయం 5వ భవనంలో కలెక్టర్ల సమావేశాన్ని నిర్వహించనున్నట్టు రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పీ సిసోడియా తెలిపారు. ఈమేరకు గురువారం రాష్ట్ర సచివాలయంలో సిసిఎల్ఏ జి.జయలక్ష్మితో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సన్నాహక ఏర్పాట్లపై ఆయన సమీక్షించారు.ఈసందర్భంగా సిసోడియా మాట్లాడుతూ జిల్లా కలక్టర్ల సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని, మొదటి రోజు కలక్టర్లతో, రెండవ రోజు కలెక్టర్లు, ఎస్పీలతో కలిసి సంయుక్త సమావేశం నిర్వహించనున్నట్టు తెలిపారు. 5వతేదీ ఉదయం 10గం.ల నుండి 11 గం.ల వరకూ కలెక్టర్ల సమావేశ ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. రెండు రోజుల్లోను ఉదయం 10గం.ల నుండి సా.6గం.ల వరకూ కలెక్టర్ల సమావేశం ఉంటుందని స్పెషల్ సీఎస్ సిసోడియా పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ల సమావేశానికి సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై ఆయా శాఖల అధికారులకు స్పెషల్ సిఎస్ ఆర్‌పీ సిసోడియా ఆదేశాలు జారీ చేశారు. ఈసమావేశానికి హాజరయ్యే కలెక్టర్లు, ఎస్పీలకు తగిన రవాణా, వసతి వంటి ఏర్పాట్లు చూడాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ సృజనను ఆదేశించారు. అలాగే కలెక్టర్ల సమావేశం నిర్వహణకు అవసరమైన వివిధ సహాయ సిబ్బందిని సమకూర్చేందుకు చర్యలు తీసుకోవాలని గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మిని ఆదేశించారు. అదే విధంగా భద్రత,అగ్నిమాపక సంబంధిత భద్రతా చర్యలను గుంటూరు రేంజి ఐజి సర్వశ్రేష్ట త్రిపాఠి, సచివాలయ ఎస్పీఎఫ్ అధికారులు చూడాలని చెప్పారు.కలెక్టర్ల సమావేశానికి సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులు, శాఖాధిపతులకు ఆహ్వానాలు పంపే ఏర్పాట్లను సాధారణ పరిపాలన శాఖ చేయాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పీ సిసోడియా చెప్పారు. అదే విధంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్, ఆడియో వీడియో సిస్టమ్, మీడియా కవరేజ్,మినిట్స్ రికార్డు వంటి అంశాలకు సంబంధించి ఐటి అండ్ సి, ప్రణాళిక, ఐ అండ్ పిఆర్, సిఆర్డిఏ విభాగాల అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సిసోడియా ఆదేశించారు.

## సునీతమ్మా... ఎక్కడమ్మా...

అనంతపురం, ఆగస్టు 2, రాయలసీమలో పరిటాల కుటుంబం అంటే తెలుగుదేశం పార్టీ వెన్నంటే ఉంటుంది. పరిటాల రవి ఉన్ననాళ్లు సీమలోని కొన్ని నియోజకవర్గాల్లో ఆయన పార్టీని ఒంటిచేత్తో గెలిపించేవారు. రవి మరణం తర్వాత సునీతమ్మ రాజకీయాల్లోకి వచ్చారు. పరిటాల శ్రీరామ్ యువకుడు కావడంతో ఆయనను పక్కన పెట్టి సునీత నేరుగా రాజకీయాల్లోకి వచ్చారు. 2014లో రాప్తాడు నుంచి గెలిచిన సునీత చంద్రబాబు నాయుడు మంత్రి వర్గంలో పనిచేశారు. పరిటాల కుటుంబం అంటేనే టీడీపీ క్యాడర్ లో ఒకరకమైన ప్రేమ.. అభిమానం. ఎందుకంటే పరిటాల రవి పేరు ఇప్పటికీ అక్కడ మార్మోగుతుంటుంది. ఆయనను అభిమానించే వాళ్లు సునీతమ్మ కుటుంబాన్ని కూడా ఆదరిస్తూ వస్తున్నారు.. ధర్మవరం, పుట్టపర్తి, రాప్తాడు నియోజకవర్గాల్లో ఇప్పటికీ పరిటాల కుటుంబానికి గట్టి పట్టు ఉందన్నది కాదనలేని వాస్తవం. 2019 ఎన్నికల్లో రాప్తాడు నుంచి సునీత ఓడిపోయారు. అయితే అదే సమయంలో ధర్మవరం నుంచి వరదాపురం సూరి టీడీపీ?ని వదిలేసి బీజేపీలోకి చేరిపోయారు. దీంతో ధర్మవరం బాధ్యతలను ఎవరికివ్వాలా? అన్న దానిపై ఆలోచించి చివరకు పరిటాల శ్రీరామ్ ను ఇన్‌ఛార్జిగా నియమించారు. రాప్తాడులో సునీత, ధర్మవరంలో పరిటాల శ్రీరామ్ పార్టీ బాధ్యతలను నెత్తికెత్తుకున్నారు. పార్టీ కష్ట సమయాల్లోనూ వారు పార్టీ జెండాను విడిచిపెట్టలేదు. ఆందోళనలు చేశారు. రోడ్లమీదకు వచ్చారు. కేసులు ఎదుర్కొన్నారు. అయితే 2024 ఎన్నికల్లో ఒకే కుటుంబానికి ఒకే టిక్కెట్ అన్న నినాదంతో పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు రాప్తాడు టిక్కెట్ మాత్రమే పరిటాల కుటుంబానికి ఇచ్చారు. పొత్తులో భాగంగా ధర్మవరం నియోజకవర్గం బీజేపీకి వెళ్లిపోయింది. దీంతో పరిటాల సునీత రాప్తాడు నుంచి పోటీ చేశారు. తిరిగి విజయం సాధించారు. అయితే ఆమెకు ఖచ్చితంగా చంద్రబాబు కేబినెట్ లో చోటు దక్కుతుందని అందరూ అంచనా వేశారు. కానీ అనూహ్యంగా ఆమె పేరు కనిపించకుండా పోవడంతో ఒకింత పరిటాల అనుచరులు అవాక్కయ్యారు. ఎందుకిలా జరిగిందన్న దానిపై వారు పార్టీ అధినేతను నేరుగా అడగకపోయినా.. కొంత ఆరా తీసే ప్రయత్నం చేశారు. కానీ పరిటాల సునీతకు సామాజికవర్గం అడ్డంకిగా మారిందనే అంటున్నారు. అదే జిల్లా నుంచి ఉరవకొండ శాసనసభ్యులు పయ్యావుల కేశవ్ కు ఆర్థిక మంత్రిగా చేయాలని భావించడంతో పరిటాల సునీతకు మంత్రి పదవి దక్కలేదని అంటున్నారు. ఇద్దరూ కమ్మ సామాజికవర్గానికి చెందిన నేతలే కావడంతో ఆమెను మంత్రివర్గంలోకి తీసుకోలేదని చెప్పినట్లు తెలిసింది. అయితే ఆమె అనుచరులు మాత్రం కొంత అసంతృప్తిగానే ఉన్నారు. తమ నేతకు మంత్రి పదవి ఇవ్వకపోవడంపై గుర్రుగానే ఉన్నారు. పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ లు ఇద్దరూ ఇప్పుడు రాప్తాడు నియోజకవర్గానికే పరిమితమయ్యారు. కనీసం అమరావతికి వచ్చి పార్టీ నేతలను కలిసే ప్రయత్నం చేయలేదంటున్నారు. మరి సునీతమ్మను పిలిచి నచ్చ చెప్పేదెవరు? చంద్రబాబు ప్రస్తుతం ఉన్న బిజీలో ఆమెకు ప్రయారిటీ ఇస్తారా? లేదా? అన్నది నేడు మడకశిర పర్యటనలో తేలనుంది.



## జనసేన ఎమ్మెల్యేలే ఆన్ డ్యూటీ

విజయవాడ, ఆగస్టు 2, ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో అద్భుత విజయాన్ని సొంతం చేసుకుంది జనసేన. పోటీ చేసిన 21 స్థానాల్లో గెలిచింది ఆ పార్టీ. దేశ రాజకీయాల్లోనే సంచలనం సృష్టించింది. పార్టీ ఆవిర్భవించి సుదీర్ఘకాలం అవుతున్నా సరైన విజయం దక్కలేదు. 2019 ఎన్నికల్లో పవన్ పోటీ చేసిన రెండు చోట్ల ఓడిపోయారు.దీంతో పరిస్థితి మరింత దిగజారింది. రాజకీయ ప్రత్యర్థుల హేళనకు,అవమానాలకు ఎదుర్కోవాల్సి వచ్చింది. అయినా సరే గత ఐదేళ్లుగా పార్టీని నిర్మాణాత్మకంగా నడిపి అధికారంలోకి తీసుకు రాగలిగారు పవన్.అయితే ప్రజలు ఇచ్చిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని భావిస్తున్నారు.అందులో భాగంగా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. పార్టీ ఎమ్మెల్యేలతో పాటు ఎంపీలు ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రకటించారు. ఇందుకు ప్రత్యేకమైన షెడ్యూల్ కూడా విడుదల చేశారు. నేటి నుంచి జనసేన ఎంపీలు, ఎమ్మెల్యేలు మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఉండి ప్రజల నుంచి అర్జీలు, పార్టీ శ్రేణుల నుంచి అభ్యర్థనలు స్వీకరించనున్నారు. నెలలో కనీసం రెండు రోజులపాటు పార్టీ కేంద్ర కార్యాలయంలో అందుబాటులో ఉండాల్సిందేనని పవన్ కళ్యాణ్ ప్రత్యేక ఆదేశాలు కూడా ఇచ్చారు. ప్రజల నుంచి వచ్చే వినతులకు పరిష్కార మార్గం చూపించాలని కూడా సూచించారు. పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం తో పాటు ఆరు కీలక శాఖ బాధ్యతలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన ప్రజా దర్బార్ కు ప్రాధాన్యమిచ్చారు. పార్టీ క్యాంపు కార్యాలయం వద్ద ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వాటికి పరిష్కార మార్గం చూపించారు. ప్రజల నుంచి సంతృప్తి రావడంతో ప్రజా దర్బార్ ను కొనసాగించాలని నిర్ణయించారు. అయితే తాను ఒక్కడినే చేస్తే సరిపోదని..పార్టీ ఎమ్మెల్యేలకు,ఎంపీలకు భాగస్వామ్యం కల్పిస్తే కార్యక్రమం విజయవంతం అవుతుందని పవన్ భావిస్తున్నారు. అందుకే కీలక ఆదేశాలు ఇచ్చారు.ఈ వినతుల స్వీకరణకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేశారు పవన్. రెండు రోజులు కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటారు. 3,4 తేదీల్లో నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ప్రజా సమస్యలు వింటారు. ఇలా సెప్టెంబర్ 10, 11 తేదీల వరకు ప్రజాప్రతినిధుల షెడ్యూల్ను విడుదల చేశారు పవన్.ఎట్టి పరిస్థితుల్లో తమకు కేటాయించిన షెడ్యూల్ లో ప్రజల నుంచి వినతులు స్వీకరించాలని స్పష్టం చేశారు. ప్రతి ఎమ్మెల్యే, ఎంపీ హాజరు కావాల్సిందేనని తేల్చి చెప్పారు.పవన్ కళ్యాణ్ వినూత్న నిర్ణయాలు తీసుకుంటున్నారు. తాను అమలు చేసి చూపిస్తున్నారు. పార్టీ ప్రజా ప్రతినిధులు అనుసరించాలని సూచిస్తున్నారు. ఎన్నికలకు ముందు నాటి నుంచే పవన్ సినిమాలకు దూరమయ్యారు. ఎన్నికల్లో గెలిచి కీలక మంత్రిత్వ శాఖలను దక్కించుకున్నారు. అయితే చాలా హుందాగా నడుచుకుంటున్నారు. పవన్ తీసుకున్న నిర్ణయాలపై ప్రజల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. సోషల్ మీడియా వేదికగా పలువురు అభినందిస్తున్నారు. ఏపీలో ప్రజలకు అందుబాటులో ఉండేలా ఎమ్మెల్యేలు, ఎంపీలకు షెడ్యూల్ వేసిన ఏ పార్టీని ఇంతవరకు చూడలేదని ఎక్కువ మంది వ్యాఖ్యానిస్తున్నారు.మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా జనసేన సభ్యత్వ నమోదు ప్రక్రియ చురుగ్గా సాగుతోంది. పది లక్షల సభ్యత్వ నమోదు క్రాస్ చేసి జనసేన రికార్డును సొంతం చేసుకుంది. తనకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు పవన్. ఒకవైపు పాలనలో వినూత్న మార్పులు చేసి చూపిస్తున్నారు.

# 30 సంవత్సరాల పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ

**- జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాజు మాదిగ .**


శ్రీ ప్రస్థానం న్యూస్ కోవెలకుంట్ల : మండలం లోని స్థానిక పట్టణంలో రాజు మాదిగ అద్వర్యం లో సంబరాలు చేసుకోవడం జరిగింది .పట్టణంలోని స్థాని బస్టాండ్ నుంచి పంచాయతీ కార్యాలయం వరకు ర్యాలీ చేయడం జరిగింది . అనంతరం మన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి యంఆర్ పి ఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ ఫొటోకు పాలాభిషేకం చేయడం జరిగింది .తర్వాత కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు .ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎస్సీ వర్గీకరణ చేస్తానని మాట ఇవ్వడం జరిగింది ఇచ్చిన మాట నెరవేర్చారు అందుకు మా జాతి అంత రుణపడి ఉంటామని వర్గీకరణ చేయకుంటే ఇక వర్గము వారే లబ్ది పొందేవారని , దాని వల్ల ఎస్ సి ఉపకులము అయిన మాదిగలు చాల నష్టాలు కష్టాలు పడ్డారని ఈ సందర్భంగా అయన అన్నారు . వర్గీకరణ చేయడం ద్వారా అన్ని ఎస్ సి ఉపకులవారు ఫలితాలు పొందుతారని దీనికోసము మంద కృష్ణ మాదిగ అన్న కష్టాలు బాధలు అనుభవించారని అయన గురించి ఎంత చెప్పిన తక్కువేనని , వీటికి ఫలితం నేటికీ నెరవేరిందని అయన సంతోషాన్ని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నంద్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాజు మాదిగ , ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు ఓబులేసు మాదిగ, కత్తి బాలసుబ్బయ్య మాదిగ, లాయర్ ఇంద్ర కుమార్ మాదిగ, పెద్ద మున్నయ్య మాదిగ, నాగేశ్వరావు మాదిగ,చిన్న పెద్దన్న మాదిగ , మద్దిలేటి మాదిగ,కిరణ్ మాదిగ రామాంజనేయులు మాదిగ తదితరులు పాల్గొన్నారు .



# రాయలసీమ కరువుకు శాశ్వత పరిష్కారం సమీప భవిష్యత్తులో లభించనున్నది

**- తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శిగా గడ్డం రామకృష్ణారెడ్డి.**

శ్రీ ప్రస్థానం న్యూస్ కోవెలకుంట్ల : రాయలసీమ మనుగడకు ఏమి కావాలో ఉద్యమ కారుడి వారసురాలిగా మరియు స్వతహాగా వైద్యురాలిగా తెలుసుకోని తగు సందర్భంలో రాయలసీమ కరువు ప్రారదోలు నీటి ప్రస్తావనను ముఖ్యమంత్రి ముందట ప్రస్తావించడం బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి వారసురాలిగా డాక్టర్ శబరికి కే సాధ్యం అయిందని తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శిగా గడ్డం రామకృష్ణారెడ్డి. అన్నారు . తరతరాల రాయలసీమ నీటి కష్టాలకు దగ్గర దారి చూపిన ధీర వనిత మన శబరి కి రాయలసీమ వాసిగా మరియు తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శిగా గడ్డం రామకృష్ణారెడ్డి అభినందనలు తెలియవరుస్తున్నారు,రాయలసీమ స్టీరింగ్ కమిటీ అధ్యక్షుడు బైరెడ్డి రాజశేఖరరెడ్డి వారసురాలిగా తండ్రి ఆశయాలకు ప్రతిబింబం నేటి మన నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి . రాయలసీమ వాదుల గుండెల్లో చెరగని ముద్ర వేసిన రాయలసీమ ముద్దుబిడ్డ మన శబరి ఇలా ఈ రోజు ముఖ్యమంత్రి కి బ్రిడ్జ్ కమ్ బ్యారేజీ నిర్మించాలని వివరించడం రాజకీయ వారసత్వం కాదు, మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నంద్యాల ఎంపీ శబరి విన్నవించుకున్న రాయలసీమ వాసుల చిరకాల స్వప్నాన్ని సవినయంగా అర్థం చేసుకొని వెంటనే బ్రిడ్జ్ కమ్ బ్యారేజీ నిర్మాణం కోసమై కేంద్రాన్ని ఒప్పించి రాయలసీమ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలబడి పోయేలా ఉందన్నారు.



# ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ హర్షణీయం

సంజామల మండలం / శ్రీ ప్రస్థానం న్యూస్: సంజామల మండలంలో మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల పోరాట ఫలితమే నేటి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అని సంజామల మండల ఎం ఆర్ పి ఎస్ అధ్యక్షుడు గడ్డం రామాంజనేయులు మాదిగ పేర్కొన్నారు. ఎస్సీ చరిత్రాత్మకమైన తీర్పు ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంజామలలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి మందకృష్ణ మాదిగ చిత్రపటానికి ఆయన ఘనంగా పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ వర్గీకరణతో అందరికీ న్యాయం చేకూరుతుందని రామాంజనేయులు తెలిపారు.



# రెండో రోజు కొనసాగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమం..



దొర్నిపాడు, జులై:02, శ్రీ ప్రస్థానం న్యూస్:- ఎన్ టి ఆర్. భరోసా సామాజిక భద్రతా పింఛన్ల పథకం కింద అందిస్తున్న వివిధ కేటగిరీలకు చెందిన లబ్దిదారులకు సచివాలయం సిబ్బందిచేత రెండవ రోజు కూడా పింఛన్లను పంపిణీ చేసినట్లు ఎంపీడీఓ.శ్రీనివాసుల తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ.మాట్లాడు తూ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌ "శ్రీ నారా చంద్రబాబు నాయుడు, ఎన్ టి ఆర్.భరోసా సామాజిక భద్రతా పింఛన్ల ద్వారా వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు అందించే పింఛన్ల పంపిణీ నీ కార్యక్రమాన్ని రెండు రోజుల్లో పూర్తి చేయాలన్న ఆదేశాల మేరకు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో నీ టిడిపి నాయకులు సచివాలయం సిబ్బంది తో కలిసి గురువారం వేకువ జామునే పించన్ దారుల ఇంటి వద్దకే వెళ్ళి 95 శాతం పైగా పింఛన్లను పంపిణీ చేయగా మిగిలిన వారందరికి కూడా రెండవ రోజు శుక్రవారము నాడు మండ్లలం లోనీ అన్ని గ్రామాలతో పాటు రామ చంద్రపురం గ్రామంలోని గ్రామ సర్పంచ్ బబ్బురి ఉమా దేవి, ఉపసర్పంచ్ బబ్బురి శిరీష,టిడిపి నాయకులు మాజీ సొసైటీ చైర్మన్ బబ్బురి వెంకట స్వామి, బబ్బురి క్రిష్ణ, ఆద్వర్యం లో సచివాలయం సిబ్బంది లబ్దిదారులకు పింఛన్లను పంపిణీ చేసినట్లు ఆయన తెలియజేశారు.. దీంతో మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో నూరుశాతం మేరకు పింఛన్ల పంపిణీనీ పూర్తి చేయడం జరిగిందన్నారు..ఈ కార్యక్రమంలో సచి వాలయం సిబ్బంది, పంచాయతి కార్యదర్శులు పాల్గొన్నారు..

# చిన వంగలి సంఘటన చాలా బాధకరం

**మృతులకు సంతాపం తెలిపిన మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్**

**ప్రసన్న భాద్యత నాది మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్**



శ్రీ ప్రస్థానం - నంద్యాల, ఆగస్టు2:- నంద్యాల జిల్లా చాగల్లమర్రి మండలం చినవంగలిలో తీవ్ర విషాదం చోటు చేసుకుందని, ఈ విషాద సంఘటన అందరిని కలిసివేస్తోందని, ప్రసన్న బాధ్యత పూర్తిగా తాను తీసుకొని ఆ బాధిత కుటుంబానికి అండగా ఉంటానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ తెలిపారు.ఈ సందర్భంగా శుక్రవారం మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారి కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేయడం జరిగింది చాగలమర్రి మండలం చినవంగలి గ్రామంలో మట్టిమిద్దె కూలి ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృత్యువాత పడడం చాలా బాధేస్తోందని అన్నారు. చినవంగలి గ్రామానికి చెందిన గురుశేఖర్‌రెడ్డి (45), దస్తగిరమ్మ (38) దంపతులు ఉండగా, వారి ఇద్దరు కుమార్తెలైన పవిత్ర (16), గురులక్ష్మి(10)లు ఉన్నట్లు సమాచారం అందిందన్నారు. కుటుంబంలో మొత్తం ఐదుగురు సభ్యులు ఉండగా, రెండో కుమార్తె ప్రసన్న కడప జిల్లా ప్రొద్దుటూరు ఉషోదయ పాఠశాలలో చదువుతున్నట్లు సమాచారం ఉందని ఈ తీవ్ర విషాద ఘటన నిన్న (గురువారం) అర్థరాత్రి సమయంలో జరిగినట్లు తెలుస్తోందని, శుక్రవారం తెల్లవారుజామున ఈ విషయాన్ని గమనించిన స్థానికులు శిథిలాలను తొలగించి చూడగా అప్పటికే నలుగురు మృతిచెందడం, ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందడం కలిసివేస్తోందని మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుంచి రావాల్సిన పరిహారం అందించేందుకు కృషి చేస్తానని అలాగే ప్రసన్న ఉన్నత చదువుల పూర్తి సహకారం అందిస్తామని మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలియజేశారుఅలాగే ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు స్పందిస్తూ బాధ్యత కుటుంబానికి అండగా ఉంటామని వారికి ఏ అవసరం వచ్చిన మా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలియజేశారు.

# రైతులు కృషి విజ్ఞాన కేంద్రం సేవలు సద్వినియోగం చేసుకోవాలి.



**సమావేశంలో వ్యవసాయ సూచనలు సలహాలు ఇచ్చిన శాస్త్రవేత్తలు.**

**కౌలు రైతులు తప్పనిసరిగా కౌలు కార్డులు పొందాలి.**

**రుద్రవరం మండల వ్యవసాయ అధికారి శ్రీకృష్ణ.**



నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:-కృషి విజ్ఞాన కేంద్రం యాగంటిపల్లి శాస్త్రవేత్తలు ఇచ్చిన సలహాలు సూచనలు పాటించి వ్యవసాయ రంగంలో ఆచరితంగా పంటలు సాగు చేసి మంచి లాభాలు పొందాలని శాస్త్రవేత్తలు రైతులకు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంనందు నూతన ప్రాంతీయ కార్యాలయం ప్రారంభించి రైతు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కృషి విజ్ఞాన కేంద్రం సేవలను ఆళ్లగడ్డ డివిజన్ లోని రైతంగానికి అందుబాటులో ఉంచడానికి రుద్రవరం లో ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటుచేశామని పలువురు శాస్త్రవేత్తలు తెలిపారు ఈ కార్యక్రమంలో. కేవీకే శాస్త్రవేత్తలు సుధాకర్ మాట్లాడుతూ నేరుగా విత్తే వరి సాగు పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ విధానం వల్ల ఎకరానికి పదివేల వరకు పెట్టుబడి ఖర్చు తగ్గించవచ్చని కావున రైతులు అందరు ఈ విధానం లో వరిసాగు పై ద్రుష్టి సారించాలని రైతులను కోరారు. శాస్త్రవేత్త ఆదినారాయణ మాట్లాడుతూ ఉద్యాన పంటలైన మిరప, పసుపు, మామిడి పంటల్లో పురుగు తెగుళ్ల యాజమాన్యం పై రైతులకు సూచనలు సలహాలు ఇచ్చారు . రైతులు కేవలం రసాయన మందులు పై కాకుండా జీవ నియంత్రణ పద్ధతులు చేపట్టి సమగ్ర సస్య రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు అనంతరం మండల వ్యవసాయ అధికారి శ్రీ కృష్ణ మాట్లాడుతూ రైతులందరు తప్పకుండా పంట నమోదు, కౌలు కార్డులు దరఖాస్తు చేసుకొని ప్రభుత్వ పథకాలు లబ్ది పొందాలని కోరారు. అనంతరం మొక్కజొన్న, మామిడి, మిరప పొలాలను పరిశీలించి రైతులకు తగు సూచనలను సలహాలను రైతులకు మండల వ్యవసాయ అధికారి శ్రీకృష్ణ సూచించారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు ఆదినారాయణ, రవి గౌడ్ తో పాటు , వ్యవసాయ విస్తరణ అధికారి రాజు, పలువురు వ్యవసాయ సిబ్బంది, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

# ఓర్వకల్లు ఎయిర్పోర్ట్ లో రన్ వే ఎక్స్టెన్షన్, నైట్ ల్యాండింగ్ కు తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయండి

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



కర్నూలు, ఆగస్టు 02:- ఓర్వకల్లు ఎయిర్పోర్ట్ లో రన్ వే ఎక్స్టెన్షన్, విమానాలు రాత్రి సమయంలో ల్యాండ్ అయ్యేందుకు వీలుగా రన్ వే లో కల్పించాల్సిన సౌకర్యాలు, కావలసిన నిధుల వివరాలతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఎయిర్పోర్ట్ డైరెక్టర్ ను ఆదేశించారు. శుక్రవారం ఓర్వకల్ ఎయిర్పోర్ట్ లోని ఎయిర్పోర్ట్ డైరెక్టర్ ఛాంబర్ లో రన్ వే ఎక్స్టెన్షన్, నైట్ ల్యాండింగ్, ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్ అంశాల పై ఎయిర్పోర్ట్ డైరెక్టర్ తో, ఇండస్ట్రియల్ అధికారులతో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఓర్వకల్లు ఎయిర్పోర్ట్ ను పరిశీలించారు.. అనంతరం రన్ వే ఎక్స్టెన్షన్ ఎక్కడ నుండి ఎంతవరకు కావాలి? ఏ లొకేషన్ లో కావాలి ? అనే వివరాలను ఎయిర్పోర్ట్ డైరెక్టర్ ని అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు..అనంతరం అధికారులతో సమావేశం అయి ఈ అంశంపై చర్చించారు.. ఓర్వకల్ మెగా ఇండస్ట్రియల్ హబ్ భూసేకరణ, అప్రోచ్ రోడ్ల ఏర్పాటు పై అధికారులతో చర్చించిన జిల్లా కలెక్టర్ ఓర్వకల్ మెగా ఇండస్ట్రియల్ హబ్ అంశంపై కలెక్టర్ అధికారులతో చర్చించారు.. సంబంధించిన మ్యాప్ ను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలిస్తూ, అందుకు సంబంధించిన వివరాలను జోనల్ మేనేజర్ ని అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు..ఓర్వకల్ మెగా ఇండస్ట్రియల్ హబ్ కి ప్రత్యామ్నాయ అప్రోచ్ రోడ్లు ఏర్పాటు, భూసేకరణ పై అధికారులతో చర్చించారు...ఓర్వకల్ మెగా ఇండస్ట్రియల్ హబ్ కి సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఎయిర్పోర్ట్ డైరెక్టర్ విద్యాసాగర్, ఎ పి ఐ ఐ సి జోనల్ మేనేజర్ సోమశేఖర్ రెడ్డి, ఓర్వకల్లు తహసిల్దార్ వెంకటరమణ, ఎంపిడిఓ మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలే భవిష్యత్తు ఆరోగ్యానికి భరోసా : సూపర్వైజర్ కళావతి

**ఈ నెల 1 నుండి 7 వరకు ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు**



శ్రీ ప్రస్థానం - గడివేముల,ఆగష్టు 2:- తల్లిపాలే భవిష్యత్తు ఆరోగ్యానికి భరోసా అని అంగన్వాడి కొరటమద్ది సెక్టార్ సూపర్వైజర్ కళావతి తెలిపారు. ఆగస్టు ఒకటి నుండి 7 వ తేదీ వరకు ప్రపంచ తాల్లిపాల వారోత్సవాలు జరుపుతున్నామని, శుక్రవారం దుర్వేషి గ్రామంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా దుర్వేశి గ్రామంలో ర్యాలీ చేసి, గర్భినులను, బాలింతలకు తల్లి పాల విశిష్టతను వివరించడం జరిగినది. ఈ సందర్భంగా "బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలను తాగించాలను, విధిగా పాటించాలని తెలిపారు. ఈ విధంగా త్రాగించటం వలన బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా లభిస్తుందని,బిడ్డ జన్మించినది మొదలుకొని 6 నెలల వరకు కేవలం తల్లిపాలను మాత్రమె త్రాగించాలి అని తెలిపారు.తల్లి బిడ్డకు పాలివ్వడం వలన తాల్లి, బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉంటారని,తల్లి పాలివ్వడం అనేది పిల్లవాని ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్ణయిస్తుందని అంగన్వాడీ సూపర్వైజర్ కలావతి తెలిపారు. ఈ కార్యక్రమంలో దుర్వేషి సి.హెచ్.ఓ, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, గర్భిణులు బాలింతలు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన దస్తగిరి స్వామి జాతర

**.పలు వీధులలో ఊరేగింపుగా తిరుగుతున్న దస్తగిరి స్వామి.**





నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:-మండల పరిధిలోని గోనంపల్లి గ్రామంలో పీర్ల పండుగ అయిన దినమున నుంచి శుక్రవారం 16వ రోజున ఘనంగా దస్తగిరి స్వామి జాతర ఘనంగా ముగిసింది. అనంతరం దస్తగిరి స్వామి పలు వీధుల వెంబడి మేళ తాళాలతో ప్రతి గడపగడపకు తిరుగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. గ్రామంలోని భక్తులందరూ స్వామివారికి ముజవారితో పతేహాలు నిర్వహించి పప్పులు, బొరుగులు పంచారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ముర్రు పాలు తప్పని సరి.

దొర్నిపాడు, జులై:02,శ్రీ ప్రస్థానం న్యూస్:- బిడ్డ పుట్టిన అరగంటలోపు తల్లికి వచ్చే ముర్రు పాలతో బిడ్డకు సమ తుల్యమైన పోషకహార పదార్థాలు అందజేయడమే కాకుండా వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది కాబట్టి అప్పుడే పుట్టిన నవ జాత శిశువు,కి ముర్రు పాలు తప్పని సరి అని దొర్ని పాడు.



పి. హెచ్.సి., హెల్త్ క్లినిక్ ఆఫీసర్ రవి, తెలిపారు.. ఆగస్టు ఒకటో తేదీ నుంచి 7 వ తేదీ వరకూ నిర్వహించే తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా శుక్ర వారం నాడు దొర్ని పాడు మండల కేంద్రంలో గల అంగన్వాడి కేంద్రం - 3 నందు సీ.హెచ్.ఓ, తో పాటు పి. హెచ్.ఎన్. బాగ్యమ్మ,లు పాల్గొని తల్లి పాల యొక్క ఆవశ్యకత పై అవగాహన కల్పించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ బిడ్డ పుట్టిన నాటి నుంచి 6నెలల లోపు పిల్లలకు సరైన ఆహారం తల్లి పాలు మాత్రమే అని సురక్షిత మైనదని అంతేకాకుండా బాల్య వ్యాధుల నుండి రక్షిండం లో సహాయపడే ప్రతీరోదకాలను కల్గి ఉంటుందనీ.తల్లి పాలు శిశువుకు వరం పౌష్టికాహారంతో కూడిన పోషకాలు అందించి రోగాల నుంచి రక్షించే అమృతం లాంటివి తల్లి పాలు కాబట్టి ఎట్టి పరిస్థితుల్లోనూ శిశువు కి తల్లి పాలే ఇవ్వాలని డబ్బా పాలు ఇవ్వద్దొని, తల్లులకు వివరించారు.. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్త వెంకట సుబ్బమ్మ, చిన్నారుల తల్లులు, బాలింతలు,పాల్గొన్నారు..

EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY PERUMALLA CHENNAKESHAVULU PRINTED AT UTTEJITHA PRINTERS, H.NO: 46/801, BUDHAWARAPETA, KURNOOL DIST. - 518001, ANDHRA PRADESH, INDIA. PUBLISHED AT H.NO: 43/217A, N R PETA, KURNOOL DIST., ANDHRA PRADESH, INDIA. EDITOR : PERUMALLA CHENNAKESHAVULU.RNI No : APTEL 2020/80757